ప్రజాశక్తి ఆదివారం అనుబంధం

స్నేహ

సెప్టెంబర్ 6, 2009

...లయం
శ్రీకాకుళం
34
43300



ఆదర్శ సీమ త్రిపుర

హ్యాపీబర్త్‌డే

(2009 సెప్టెంబర్ 6 నుంచి 2009 సెప్టెంబర్ 12 వరకు)

గణేష్
4సం॥, సెప్టెంబర్-6
ధనలక్ష్మి-రాములు
బాగ్‌లింగంపల్లి-హైదరాబాద్

షేక్ కరిష్మాకౌసర్(హనీ)
2 సం॥, సెప్టెంబర్-6
సలీమా-కరీముల్లా
తెనాలి-గుంటూరు

పి. భానుశ్రీ
6సం॥, సెప్టెంబర్-6
రమణి-సురేష్‌కుమార్
బాగ్‌లింగంపల్లి-హైదరాబాద్

పీటర్
3సం॥, సెప్టెంబర్-12
చిన్నా-శ్రీనివాస్
బాసురేగడి-రంగారెడ్డి

వి. లహరి
సెప్టెంబర్-9
మీనాకుమారి-శ్రీనివాసరావు
అమరావతి-గుంటూరు

వి. అలేఖ్య
సెప్టెంబర్-10
మీనాకుమారి-శ్రీనివాసరావు
అమరావతి-గుంటూరు

రిత్విక
2సం॥, సెప్టెంబర్-2007
చంద్రిక-వీరారెడ్డి
ఎన్ఎస్‌పి క్యాంపు-ఖమ్మం

బిందుమైత్రి
4సం॥, సెప్టెంబర్-2005
పుష్పలత-మట్టయ్య
వరంగల్ క్రాస్‌రోడ్డు-ఖమ్మం

ఎ. శైలుష(పాప)
3సం॥, సెప్టెంబర్-11
రత్నకుమారి-రాజశేఖర్
కతేరు-రాజమండ్రి

ఎ. శైవాలిని
6సం॥, సెప్టెంబర్-11
రత్నకుమారి-రాజశేఖర్
కతేరు-రాజమండ్రి

టి. జశ్వంత్‌రెడ్డి(సన్నీ)
5సం॥, సెప్టెంబర్-2004
ప్రమీలమ్మ-నాగిరెడ్డి
రామాపురం-కడప

ఆహ్వానం

మీ చిన్నారులకు కూడా ఇలా పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పాలని ఆశ పడుతున్నారా! అయితే ఆలస్యం ఎందుకండి! వెంటనే పోస్ట్ కార్డు తీసుకోండి. దాని మీద మీ బాబు- పాప పేరు , పుట్టిన తేదీ, నెల, సంవత్సరం, ఊరు , తల్లిదండ్రుల వివరాలు రాసి పోస్ట్ చేయండి. అన్నట్టు కార్డు పై కలర్ ఫొటో అతికించడం మరువకండి. అయితే మీ చిన్నారి వివరాలను 15 రోజుల ముందుగానే మాకు అందేవిధంగా పంపగలరు.

మా చిరునామా
హ్యాపీ బర్త్‌డే, ప్రజాశక్తి ప్లాట్ నెం. 21/1,
ఎం.హెచ్ భవన్
ఆజమాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా, బాగ్‌లింగంపల్లి,
హైదరాబాద్-500 020
email- venkateshcartoon@gmail.com

మనలో మాట

ఎలా చెప్పాలి?

నిండా దుప్పటి కప్పుకొని ... కమ్మటి కలలు కంటున్నవేళ ... మొహమ్మీద పడిన చల్లటి నీళ్లు బలవంతంగా నిద్ర లెమ్మంటాయి. నిద్ర మొహం కడుక్కొని పుస్తకాల సంచీ భుజాన వేసుకొని ట్యూషన్ దారి పట్టడంతో రోజు ప్రారంభమౌతుంది. ఆ క్షణం నుంచి కళ్లు చూస్తుండాల్సిందే. చెవులు వింటుండాల్సిందే. ఏది నేర్పితే అది చిలుకపలుకులు పలకాల్సిందే. టీచర్ అడిగినప్పుడు మాత్రం ప్రాణం వున్న రోబోలా టక్కున సమాధానం చెప్పాలి. పరీక్షలు పెట్టినప్పుడు నూటికి నూరు మార్కులు రావాలి. లేకపోతే 'మొద్దు' కింద జమకట్టేస్తారు.

ఇంట్లో, ట్యూషన్లో, స్కూల్లో, కాలేజీల్లో ఎక్కడ చూసినా మార్కులు... ర్యాంకులు... గ్రేడ్లు అన్న శబ్దాలే ప్రతిధ్వనిస్తుంటాయి. "ఎంతో కష్టపడి మంచి స్కూల్లో/కాలేజీలో వేశాం. ఫీజులు కట్టాం. పుస్తకాలు కొనిపెట్టాం. ఆ మాత్రం కష్టపడి చదవలేవా?" అంటారు ఇంట్లో. కూడు, నీళ్లు మానైనా సరే బట్టీయం పట్టైనా సరే స్టేట్ ర్యాంక్‌లపై గురిపెట్టమంటారు స్కూల్లో, కాలేజీల్లో. లాభాలనార్జించి పెట్టే ర్యాంకుల పంట పండించేందుకు వీలుగా వారికి కఠిన 'శిక్ష'ణే ఇస్తారు.

ఏ సబ్జెక్టయినా సరే మొదటి పేజీ నుంచి చివరి పేజీ వరకు కంఠస్తం కావాల్సిందే. అణుమాత్రం తేడా వచ్చినా, వారు నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవడంలో వెనుకబడినా తోటివారి ముందే దూషణభూషణలూ, అవమానాలూ సర్వసాధారణం. ఎంతసేపూ 'మార్కులు రావాలి. ర్యాంకుల పంట పండించాలి' అనే అంటారు. అయితే .... చిన్నారుల మనసు ఘోష పట్టేదెవరికి?

వారు చదివే చదువును నిర్ణయించేది వారు కాదు. మార్కెట్లు నిర్దేశిస్తాయి. అప్పటికి ఏది చదివితే 'మంచి' ఉద్యోగాలొస్తాయనుకుంటే అదే తల్లిదండ్రుల లక్ష్యం. రైతుల ఆత్మహత్యలు చూసి చలించిపోయిన ఓ పసిహృదయం ఆ రంగంలో పరిశోధనలు చేయాలనుకోవచ్చు. అయితేనేం అమ్మానాన్నలు మాత్రం వాడిని ఏ సాఫ్ట్‌వేర్ ఇంజనీరో, డాక్టరో కావాలని డిక్టేట్ చేయవచ్చు. ఇంజనీర్లు, డాక్టర్లు తప్ప ఇతరులు బతకలేనట్టు, వారికి సమాజంలో ఏమాత్రం విలువ లేనట్లు తల్లిదండ్రులు భావించవచ్చు. ఈ రెండు వైరుధ్యాల నడుమ పసిహృదయం ఎంతగా నలిగిపోతుందో ఆలోచించేవారెవరు? నిర్దేశించిన ర్యాంకుల టార్గెట్లు చేరలేక.. వత్తిడి తట్టుకోలేక.. ఆత్మహత్యే మేలని భావించే విద్యార్థుల ఉసురు ఎవరిది? వారి మనసుని... మనసులోని చిన్ని చిన్ని లక్ష్యాలను గుర్తించలేని తప్పెవరిది? ఎంతో గారాబంగా పెంచి పెద్ద చేసుకున్న పిల్లలు ప్రాణాలతో వుంటేనే ఏ చదువైనా అన్న చిన్న విషయం అర్థం కావాలంటే ఎలా చెప్పాలి? ఎలా చెప్పాలి?

★

ఈ సంచికలో....

టపా	...	2
తెల్సా	...	3
కవిత్వమ్	...	6
రుచి	...	7
సమ్‌థింగ్ స్పెషల్	...	8
బాలనేస్తాలు	...	12
అట్టమీది కథ	...	14
క్రైమ్ కథ	...	19
చూద్దామా	...	20
కథ	...	22
కొత్తపుస్తకాలు	...	24

ఇంకా...

స్ఫూర్తి ... 4

కమ్యూనిస్టుగా నిలబెట్టిన పుస్తకం

సీరియల్ ... 10

గని

నవ్వుల్ పువ్వుల్ ... 18



స్వైన్ వివరాలన్నీ తెలిశాయ్

'స్వైన్ ఫ్లూ స్వైర విహారం' కవర్ స్టోరీ బాగుంది. ఆగస్ట్ 23 ఆదివారం అనుబంధం స్నేహలో అట్టమీది కథ చదివిన తర్వాత భారతదేశాన్ని ప్రస్తుతం గడగడ లాడిస్తున్న 'స్వైన్ ఫ్లూ' అంటే ఏమిటి? ఏ వైరస్ వల్ల వస్తుంది? మనకు ఎలా సోకుతుంది? నివారణ చర్యలు ఏంటి? ఎలాంటి మందులతో ఈ వ్యాధిని అరికట్టవచ్చునో తెలుసుకున్నాం. మరియు మరణం ఎలా సంభవిస్తుందో, వ్యాక్సిన్ ఎప్పుడు తీసుకోవాలో చక్కగా వివరించారు. మానిటరింగ్ సెల్ నెంబర్లు, వ్యాధిపై గల అపోహలు, వాస్తవాలు ఖచ్చితంగా తెలుసుకుని మా పాఠశాల విద్యార్థులకు నోట్స్ రూపంలో రాయించి వారి తల్లిదండ్రులకు, సమాజానికి తెలిపే ప్రయత్నం చేశాం. స్వైన్ ఫ్లూ వ్యాధిపై విస్తృత ప్రచారం అవసరమని గుర్తించాం. నిర్లక్ష్యం చేస్తే ఎలాంటి పరిణామాలు సంభవిస్తాయో కూడా తెలుసుకున్నాం. అట్టమీది కథను అందించిన ప్రజాశక్తికి, స్నేహకు అభినందనలు.

కామిడి సురేష్ రెడ్డి,
పరకాల, వరంగల్.

నవ్వుల పేజీ భేష్

ఈ వారం స్నేహలో అట్టమీది కథగా నవీన్‌కుమార్ అందించిన స్వైన్‌ఫ్లూ స్వైర విహారం ప్రయోజనాత్మకంగా వుంది. 'స్వైన్ ఫ్లూ అపోహలు – వాస్తవాలు' బాక్స్‌లో అందించిన సమాచారం చాలా ఉపయోగకరంగా వుంది. సమ్‌థింగ్ స్పెషల్‌లో కందిపప్పు ధర ఆకాశాన్నంటడం విచారకరమే కానీ దీని ప్రత్యామ్నాయంగా ఇతర దినుసుల పోషకాలను ఆస్వాదించే అవకాశం ఇప్పుడే వచ్చిందనుకోవాలి. 'తెల్సా' ద్వారా రూపాయి నాణెం కథ తెలిసింది. 'పొ...డ...వా...టి పెళ్లి గౌను' భలే వుంది. 'నవ్వుల్ పువ్వుల్' కోసం ఒక పూర్తి పేజీ కేటాయించడం అభినందనీయం. 'బేబీ భీమ' పరిస్థితి అయ్యో రామా అనేలా వుంది. 'ఆరోగ్యం'లోని అంశం పెద్దలంతా చదివి అవగాహన చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా వుందనిపించింది. బాల నేస్తాలులో పిల్లి బొమ్మ సంగతులు బాగున్నాయి. 'మనలోమాట' వినాయకుడి భూలోక యాత్ర చూసి విస్తుపోవడంతోనే సరిపెట్టకుండా పాలకుల బుద్ధి మారేట్టు చేయడం దేవుడి విధి! మరి దేవుడి లీల ఎలా వుందో?

నేమాన సుభాష్‌చంద్రబోస్,
ఇలిసిపురం, శ్రీకాకుళం.

'స్ఫూర్తి' చదివి గతస్మృతులు నెమరేసుకున్నా

కామ్రేడ్ ఆర్.రఘు రాసిన ఇ.ఎం.ఎస్. భారత స్వాతంత్ర్య పోరాట చరిత్ర నన్ను గత కాలానికి తీసుకెళ్లింది. 1992 నుండి ఆ బృహత్‌గ్రంథాన్ని తరచూ చదువుతూ నా చారిత్రక జ్ఞానానికి పదును పెట్టుకుంటున్నాను. దీనికి కొనసాగింపుగా ఇ.ఎం.ఎస్ రచించిన 'భారతదేశ చరిత్ర', 'వేదభూమి', రెండు పుస్తకాలు నేను అనువదించగా ప్రజాశక్తి బుక్ హౌస్ వారు 20 సంవత్సరాల కిందటే ప్రచురించిన విషయం తెలియ జేయడానికి ఆనందిస్తున్నాను.

ఎ.జి. యతిరాజులు,
చిత్తూరు.

గురుతులు బాగున్నాయి

ఈవారం కవితల్లో భాస్కర్ గారి 'యాత్ర' బాగుంది. కవర్ స్టోరీ ద్వారా స్వైన్ ఫ్లూ గురించి అవగాహన కలిగించినందుకు ధన్యవాదాలు. గతం గురుతులు కథ మాకు బాగా నచ్చింది. 'తెల్సా'లోని అగ్గిపుల్లలతో అద్భుతాలు బాగున్నాయి. ఇంకా కోలా అనే జంతువు గురించి కూడా తెలుసుకున్నాం. పొడవాటి పెళ్లిగౌను అందంగా వుంది. రఘుగారికి స్ఫూర్తిని ఇచ్చిన ఇ.ఎం.ఎస్ నంబూద్రిపాద్ "భారత స్వాతంత్ర్య పోరాట చరిత్ర" నిజంగానే ఎందరికో స్ఫూర్తిని కలిగించింది.

రాధిక, ఒంగోలు.

జబ్బుల్లో వింత జబ్బులు వేరయా

రెండు వారాలుగా 'ఆరోగ్యం'లో పిల్లల మనస్తత్వం గురించి, దానికి పెద్దవాళ్లు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి చాలా వివరాలు అందించినందుకు అభినందనలు. 'బేబీ భీమ' చదివిన తర్వాత ఎన్ని వింత జబ్బులున్నాయో అనిపించింది. ఈవారం కథ బాగుంది. మనలోమాట చదివిన తర్వాత వినాయకుడికి కూడా భూలోక వ్యాధుల భయం పట్టుకుంటుందేమో, ఇక్కడి ఫ్యాషన్లకు ఆకర్షితుడౌతాడేమో అనిపిస్తుంది. పొడవాటి పెళ్లి గౌను బాగుంది. అట్టమీది కథ ద్వారా స్వైన్ ఫ్లూకు



సంబంధించిన సమాచారం చాలా ఉపయోగకరంగా వుంది.

సంజయ్, కోదాడ.

నమ్మలేకపోయాం

ఆగస్టు 23 స్నేహ అట్టమీది కథలోని స్వైన్ ఫ్లూ గురించి అన్ని కేంద్రాల్లో ఒక కమిటీ వేసి ప్రచారాలు చేసి ఈ భయంకరమైన వ్యాధిని తరిమికొట్టాలి. 'మనలో మాట'లోని వినాయకుడి భూలోక యాత్ర చాలా బాగుంది. 'స్ఫూర్తి' ద్వారా చారిత్రక వెలుగు స్వాతంత్ర్య పోరాటం గురించి తెలుసుకున్నాం. ఎందరో మహానుభావులు త్యాగం చేసిన పుణ్యభూమిని ఆర్.రఘుగారు గుర్తుచేశారు. 'బేబీ భీమ'ను చూసి ఆశ్చర్యపోయాం. ఈ పాపకు ప్రభుత్వం సాయంచేసి ఆదుకోవాలని వేడుకొంటున్నాము. 'చూద్దామా'లో అలీఘర్ విశ్వవిద్యాలయం గురించి తెలుసుకున్నాం. 'బాలనేస్తాలు'లో పిల్లి బొమ్మ తయారు చేసే విధానం బాగుంది. అలాగే ఆకు జంతువుల బొమ్మలు చూసి పిల్లలు బాగా ఎంజాయ్ చేస్తున్నారు. ఇలాంటివి ఎన్నో పిల్లలకు అందించాలని కోరుకుంటున్నాం. ఇంకా చివరి పేజీలో పొ...డ...వా...టి పెళ్లి గౌను ని చూసి అది కుట్టడానికి మూడు నెలలు పట్టిందంటే నమ్మలేక పోయాం. ఈ వారం స్నేహ చాలా తమాషాగా వుంది.

అనుపోజు సంతోషినాగరాజు,
విజయనగరం.

★

పొట్టివారూ గట్టివారే

బలవంతుడు అనడానికి పొడవు ఏమాత్రం ప్రమాణం కాదు. ఇంగ్లండ్ చక్రవర్తి కింగ్ ఛార్లెస్ ఆస్థానంలో హడ్సన్ అనే పొట్టివ్యక్తి వుండేవాడు. ఒకసారి ఒక స్త్రీ గురించి జరిగిన వివాదంలో కత్తియుద్ధం చేసి ఆమెను గెల్చుకోవాల్సి వస్తుంది. ఆ పోరాటంలో హడ్సన్ సునాయాసంగా నెగ్గాడట. అలాగే ఫ్రాన్స్‌ని పాలించిన కింగ్ పెపిన్ (క్రీ. శ. 751 - 768) కూడా చాలా పొట్టివాడే. అయినా గొప్ప పోరాట పటిమ గలవాడు. ఆయన దగ్గర ఎప్పుడూ ఆరడుగుల పొడవున్న కత్తి ఉండేదట. 5వ శతాబ్దంలో యూరోప్‌ని గడగడలాడించిన హంగేరీ రాజు అటిల్లా కూడా చాలా పొట్టిగా వుండేవాడు. ఈయన గూర్చి ఒక వింత కథ ప్రచారంలో వుంది. ఆయన తన పెళ్ళిరోజున మరణించాడని, అందుకనే హంగేరీలో ఒక కొండమీద ఆయన మృతదేహాన్ని ఒక శవపేటికలో బంగారు, వెండి, ఇనుప తొడుగులతో భద్రపరచి దాచి ఉంచారని, ప్రజలు ఇప్పటికీ విశ్వసిస్తుంటారు.

సృష్టిలోనే తీయని పండు

సృష్టిలో అన్నింటికన్నా తీయనైనది ఏది? ఈ ప్రశ్నకు మనకు సహజంగా 'స్నేహమేనోయ్' అని, 'తల్లి ప్రేమ' అని రకరకాల సమాధానాలు లభిస్తాయి. శాస్త్రజ్ఞులు మాత్రం ఈ సమాధానాలను అంగీకరించరు.

దక్షిణాఫ్రికాలోని వర్షారణ్యాలలో కంఫిటీ చెట్టు వుంది. దాని పండు అంతా ఇంతా తీపి కాదు. ఆఫ్రికన్లు శతాబ్దాలుగా తమ ఆహార పదార్థాలలో తీపికోసం ఈ పండునే వాడుతున్నారు. ఈ పండ్లలో తీపికి కారణం అందులో ఉండే ప్రొటీన్ మాత్రమే. ఈ ప్రొటీన్ పేరు తౌమటిన్ -1. కాలిఫోర్నియా విశ్వవిద్యాలయానికి చెందిన వారు, నెదర్లాండులోని ఉట్రెక్ట్ విశ్వవిద్యాలయం వారిని కలిసి ఆ ప్రొటీన్‌పై రకరకాల పరీక్షలు చేశారు. చివరకు దాని రసాయనిక నిర్మాణాన్ని కనుగొన్నారు. దీనివల్ల మనిషికి గల రుచి గ్రహించే శక్తి గురించి కూలంకషంగా తెలుసుకోవచ్చునని పరిశోధకులు అభిప్రాయపడుతున్నారు.



నవ్వుల పండుగ

ప్రాచీన రష్యా నగరమైన షికీ జిల్లా కేంద్రం. షికీ హాస్యానికి ప్రసిద్ధి. అక్కడ నవ్వుల పండుగ వ్యవహారంలోకి రావటానికి ఆసక్తికరమైన కథ వుంది. ఒక ఆషాఢభూతి షికీ దగ్గర కొండలలో నివసిస్తూ తాను రససిద్ధుడిననీ, తనకు అనేక విద్యలు తెలుసుననీ ప్రగల్భాలు పలికేవాడు. ఐదుగురు వ్యక్తులు అతని మాటలు నమ్మి అతన్ని అనుసరించారు. అయితే ఆ వ్యక్తి వారిని మోసం చేసి ఉడాయిస్తాడు. వెర్రి మొహాలు వేసుకొని వెనక్కి వచ్చిన ఆ ఐదుగుర్ని చూసి ప్రజలు హేళన చేస్తారు. అప్పటి నుండి ఆ నవ్వుల పండుగ ప్రారంభమైంది. ఈ కథ రష్యా సాహిత్యంలో కూడా చోటు చేసుకుంది. తొలుత ఈ కథ నాటకంగా ప్రదర్శితమై, అజర్ బైజాన్‌లో ప్రజల మెప్పు పొందింది. ఈ విజయాన్ని పురస్కరించుకొని మీర్జాఫత్ అలీ అఖండోవ్ మరో ఐదు హాస్య నాటకాలను రచించారు. పశ్చిమ దేశాల వారు మొలియార్‌ను హాస్య రచయితగా గౌరవించినట్టే ప్రాచీన దేశాలు మీర్జాఫత్ అలీని గౌరవిస్తాయి.

తెలుసా!



గుడ్లగూబ గూటిని శభ్రం చేసే పాము

పక్షుల గూళ్ళు కొన్ని సందర్భాలలో చాలా అపరిశుభ్రంగా వుంటాయి. పక్షులు గుడ్లు పెట్టి పొదిగి, పిల్లలు బయటకొచ్చిన తరువాత పగిలిన గుడ్ల పెంకుల వల్లనూ, పక్షి పిల్లలు వేసే రెట్టల వల్ల గూడు అపరిశుభ్రంగా మారుతుంది. దీని ఫలితంగా వివిధ రకాల క్రిమికీటకాలు చేరడంతో పక్షి పిల్లలకు వివిధ రోగాలు సంక్రమించి మరణిస్తుంటాయి. అయితే గూటిని శుభ్రంగా వుంచుకునేందుకు పక్షులు కొన్ని రకాల పద్ధతులను అవలంభిస్తాయి. ఈ విషయాన్ని తెలుసుకునేందుకు శాస్త్రజ్ఞులు చేసిన ప్రయత్నాలు కూడా ఫలించాయి. అమెరికాలోని బేలర్ విశ్వవిద్యాలయానికి చెందిన ఇద్దరు జీవ శాస్త్రజ్ఞులు 'ఓటస్ పసియోగ' అనే గుడ్లగూబ జాతిని పరిశీలించారు. ఈ గుడ్లగూబ గూటిని శుభ్రపరిచేందుకు ఒక రకమైన పామును ఉపయోగించుకుంటున్నట్లు వారు గమనించారు. 'లెప్టో టిప్లాస్ డుల్సిస్' అనే శాస్త్రీయ నామంగల ఈ పామును 'గుడ్డి పాము' అని పిలుస్తారు. కళ్ళు లేని ఈ పాము నేల లోపల బొరియలు చేసుకొని జీవిస్తూ అక్కడి చెదలను, ఇతర కీటకాలను భుజిస్తుంటుంది. తన గూటిలో గుడ్లు పగిలి పిల్లలు బయటకు రాగానే గుడ్లగూబ పాము కోసం వెదకనారంభిస్తుంది. నేల పైపొరను ముక్కుతో, కాలి గోళ్ళతో పెళ్ళగించి గుడ్డి పామును పట్టుకుంటుంది. ఆ పాము గూటిలో ఉండే కీటకాలను భుజిస్తుంది. ఫలితంగా గూడు శుభ్రంగా వుంటుంది. పిల్లలు పెద్దవి కాగానే గుడ్లగూబ గుడ్డిపామును తిరిగి నేల మీద పడేస్తుంది. బొరియ చేసుకుని గుడ్డిపాము దాని బతుకు అది బతుకుతుంది. అదన్నమాట సంగతి.

స్ఫూర్తి

- సింహాద్రి శివారెడ్డి
సిపిఐఎం సీనియర్ నాయకులు

కమ్యూనిస్టుగా నిలబెట్టిన పుస్తకం



అలా అండర్ ట్రయిల్ జైలు జీవితం, రిమాండు జీవితం, 3 శిక్షలు పడి సి క్లాసు జీవితం, డిటెన్యూ జైలు జీవితం ఇలా అన్ని రకాల నిర్బంధాలను చవిచూశాను. అన్నిటికంటె అండర్ ట్రయిల్ పోలీసు కస్టడీలో ఉండడంతో ఎప్పుడు చంపేస్తారో తెలియని మానసిక స్థితిలో బాధపడాల్సి ఉంటుంది. పిరికివాడు రోజూ చస్తాడు - ధైర్యవంతుడు ఒక్కసారే చస్తాడు. అనేది అక్కడ తెలుస్తుంది. ఎప్పుడు వదిలిపెడతారో తెలియని డిటెన్యూ జీవితంలో మనలోని అన్ని బలహీనతలు బయటపడతాయి. కొందరికి మానసిక స్థితి దెబ్బతింటుంది. తీరడానికి వీలయిన కోర్కెల కోసం పాకులాట కూడా సాగుతుంది. అసహనం ఎక్కువ అవుతుంది. కోర్కెలు విజృంభిస్తాయి. జైలు అనేది పెద్ద పరీక్షా కేంద్రం. కమ్యూనిస్టు గొప్ప దేశభక్తుడు. కార్మిక వర్గ పక్షపాతి అయినా డిటెన్యూగా పరీక్షలో నెగ్గవలసిఉంటుంది. నిర్బంధాలలో, చిత్రహింసలతో పైన చెప్పకొన్న అన్నిరకాల జైలు జీవితంలో నిలబడ్డాను. శత్రువుకు లొంగలేదు.

మనిషి గట్టి పడడానికి, వర్గ దృక్పథంతో ఆలోచించడానికి ఉపయోగపడే పుస్తకాలే ఎక్కువగా చదివాను. వీటన్నిటిలో ఒక పుస్తకం మాత్రం నన్ను కమ్యూనిస్టుగా నిలబెట్టింది. ఆ చిన్న పుస్తకమే 'లెనిన్- పల్లెటూరి పేదలు'. ఇది చదివి వర్గ విభజనను - దోపిడీ పద్ధతులను, మా గ్రామంలో దోపిడీచేసే కుటుంబాల గురించి తెలుసుకున్నాను. మా కుటుంబం కూడా చాకిరీ చేసేది. అయినా పాలేరు, కూలీల శ్రమ దోపిడీ ఎక్కువ అనేది అర్థమైంది. శ్రమచేస్తే బతికే సమాజం కోసం, దోపిడీ లేని సమాజం కోసం కమ్యూనిస్టులు పోరాడుతున్నారని లీలగా తెలుసుకోగలిగాను. మాకున్న ఆస్తిని బట్టి మాది ధనిక రైతు కుటుంబం. గ్రామంలో చాలా మంది పేదరైతులు, వ్యవసాయ కార్మికులు, అడుక్కునేవారు, వృత్తుల వారు ఉన్నారు. మాకంటే పెద్ద ధనిక, భూస్వామ్య రైతులు, వడ్డీ వ్యాపారులు ఉన్నారు. వడ్డీ వ్యాపారులు, కో-ఆపరేటివ్ బ్యాంకు అప్పుల కింద మాతో సహా భూములు కోల్పోయిన రైతులున్నారు. 'బండ్లు ఓడలవుతాయి. ఓడలు బండ్లు' అవుతాయి అని మా నాన్నగారు అంటూ ఉండేవారు. కాబట్టి మనం కూడా పేదలం కావచ్చు, దరిద్రులం కావచ్చు - అనేది కూడా మనసులో మెదిలేది. పరిష్కారం నాకు పూర్తిగా తెలియదు. కాని 'లెనిన్-గ్రామీణ పేదలు' పుస్తకం చదవడంతో కొత్త ఆలోచనలు బయలుదేరాయి. కమ్యూనిస్టుగా పనిచేయడం మంచిదనుకున్నాను.

నన్ను పేదప్రజలవైపు పనిచేసేలా స్ఫూర్తి నింపిన 'లెనిన్- పల్లెటూరి పేదలు' పుస్తకాన్ని నా పదహారవయేట చదివాను. మొదటిసారి చదివినప్పుడు పూర్తిగా అర్థంకాలా! మళ్లీ నిదానంగా చదివాను. 1944వ సంవత్సరంలో ఆ పుస్తకం నా చేతికొచ్చిన సంఘటన ఇప్పటికీ నాకు బాగా గుర్తుంది. అప్పట్లో నెలకుదిటి నాగేశ్వరరావుగారు నాకు రైతుసంఘం గురించి చెప్పి 200 సభ్యత్వ రసీదు కాగితాలు అందించారు. వాటితోపాటు ఒక చిన్న పుస్తకం నా చేతిలో పెట్టి "ఇది రైతులకు ఉపయోగపడుద్దయ్యా. రైతుసంఘంలో పనిచేసేవాళ్లు చదవాలి" అన్నారు. దాని ఖరీదు పావలా. వెంటనే చెల్లించాను. రైతులు, పేదరైతులు, ధనిక రైతులు, భూస్వాముల స్వభావం ఎలా వుంటుంది? మనం ఎవరి తరపున పనిచేయాలి? అనే విషయాలను సూటిగా అర్థమయ్యేలా చెప్పిందీ పుస్తకం. అది చదివాకే "మనం పేద రైతులకోసం పనిచేయాలి. మధ్య తరగతి రైతులను కలుపుకుపోవాలి. భూస్వాములకు వ్యతిరేకంగా పనిచేయాలి" అనుకున్నా. ఈ విధంగా ఆలోచింపచేసిన పుస్తకమే 'లెనిన్-పల్లెటూరి పేదలు'. పైగా నా ఉద్యమ జీవితానికి ఒక స్పష్టత కల్పించిన పుస్తకమిది. రైతాంగం అప్పటికే పట్టాలు లేక, ఎరువులు, వ్యవసాయ పనిముట్లు లేక అల్లాడుతోంది. కోఆపరేటివ్ బ్యాంకుల్లో వేలిముద్రలు వేసి దివాళా తీసి వుంది. వారికోసం ఏదైనా చేయాలన్న తపన మెదలైంది. జనం కోసం పనిచేయాలన్న పునాది పడింది.

ఆ తర్వాత చదివిన "చైనా ఎర్ర సైన్యం" ఇచ్చిన స్ఫూర్తికూడా నా మీద చాలా వుంది. దీన్ని 1948లో చదివాను. ఇందులో గెరిల్లాదళం ఓసారి పెద్ద నది దాటాల్సి వస్తుంది. అవతల ఒడ్డున కొమింటాంగ్ సైన్యం నిలబడి ఉంది. వంతెన మీదగా దాటడం అంటే ఎక్కువ ప్రాణాలు బలిఇవ్వవలసి ఉంటుంది. పైగా కటిక చీకటి. మావో తన సైనిక గెరిల్లా దళంతో మాట్లాడుతూ ఇప్పటికిప్పుడు చావటానికి సిద్ధమైనవారు ఎవరో చేతులెత్తమన్నాడు. ఐదుగురు చేతులెత్తుతారు. ఆ వంతెన కిందగా అవతలిదరికి వెళ్ళడానికి ఉన్న గొలుసుల ద్వారా వేళ్లాడుతూ వెళ్ళాలి. నది పరవళ్ళు తొక్కుతూ పారుతుంటుంది. గొలుసులు పట్టుకొని వెళ్ళి చేతి బాంబులు వేసి కొమింటాంగు సైన్యాన్ని బెదరగొట్టాలి. ఈ విప్లవ కర్తవ్యాన్ని మీ అయిదుగురు నెరవేర్చాలి అని మావో చెప్పాడు. నదిలోనే నలుగురు జారి కొట్టుకుపోతారు. చివరకు ఒకడు నోటితో పట్టుకెళ్ళిన బాంబు కొమింటాంగ్ సైన్యంమీద విసురుతాడు. శత్రువులు బెదిరి చెల్లా చెదురౌతారు. వంతెన మీదగా వస్తున్న గెరిల్లాలు శత్రువులను వెంబడించి తరిమేస్తారు. ఎర్రసైన్యం చదివినపుడు నా మదిలో

ముద్రపడిపోయిన సంఘటన ఇది.

ఇలా పార్టీలో వీరుల్లాగ నిలబడినవారు, శత్రువు కాల్పుల్లో అమరులైనవారు మన గుండెల్లో దాగి ఆశయాన్ని గుర్తు జేస్తుంటారు. పార్టీ పిలుపుతో దళాల్లో జేరాం. చేరిన ముగ్గురం ఒకటిన్నర సంవత్సరం తరువాత ఇళ్ళకు జేరాం. 1949లో జరిగిన కూలిరేట్ల పోరాటంలో పాలేర్ల సమ్మెలో పాల్గొన్న పేదల బిడ్డలు ఇప్పటివరకు గ్రామంలో మాతోపాటు ఉన్నారు.

పాలేర్లుగా ఉండినవారు తరువాత గ్రామ సర్పంచులుగా ఎన్నికయ్యారు. పార్టీకి పేరు తెచ్చారు. అదే సిపిఎం పార్టీ ప్రత్యేకత. ఘడి వేముల పోలీసు స్టేషన్‌పై దాడిచేసి 10 తుపాకులు తెచ్చిన ఘనత మా ఊరి కామ్రేడ్‌దే. పేరు సత్యమారెడ్డి. పాలేరుగా ఉండి చదువుకున్నాడు. పార్టీ సభ్యుడయ్యాడు. జైళ్ళలోబడ్డాడు, కాన్‌సెంట్రేషన్ క్యాంపులో నెట్టబడ్డాడు, దళాల్లో జేరి వీరుడిలా నిలబడ్డాడు. పాలేరుగా ఉంటూ రహస్యంగా వచ్చిన పార్టీ నాయకులకు షెల్టరు యిచ్చేవాడు. మన విప్లవ కమ్యూనిస్టు నేత కామ్రేడ్ పరసా సత్యనారాయణగారికి షెల్టరు ఇచ్చిన ధైర్యశాలి. మట్టిలో మాణిక్యాలుంటాయని మన నాయకులు చెప్పేది వాస్తవం. మన పని అలాంటి కార్యకర్తలను వెతకడం, తయారుజేసుకోవడం ప్రధాన బాధ్యత.

ఈ సందర్భంగా ఒక సంఘటన గురించి చెప్పుకోవాలి. 1951లో దళాల్లో వున్నాను. ఓరోజు దళం దాచిపెట్టిన బియ్యం, పప్పులు మూటకట్టుకొని ఇంటీరియంలోకి (ఇంకా దట్టమైన అడవుల్లోకి) తీసుకెళుతున్నాం. సమయంలో "ఎవర్రా! నిలబడండిరా" అని అరుపు వినిపించింది. భుజాల మీది సంచులు కింద పడేసి పరుగు లంకించుకున్నాం. రెండు కొండల మధ్య వాగు చెట్లతో నిండి ఉంది. కొండ పక్క అంచున దారి. దారిలో నుండి కేక. నాతోటి కామ్రేడ్ మరో పక్క కొండ ఎక్కుతున్నాడు. నేను పక్కకు తప్పుకున్నాను. ఆ కామ్రేడ్ పై జరిపిన తుపాకి కాల్పు రాతికి తగిలింది. ఇద్దరం తేలిగ్గా ఊపిరిపీల్చుకుని మైలు దూరంలో ఉన్న షెల్టరుకు చేరుకున్నాం. ఆ రోజు తినడానికేమీ లేదు. ముడి సజ్జలు వండినా ఉడకవు - కొద్ది రోజులు అవే తిన్నాం. చిలగడదుంపలతో కొన్ని రోజులు, అడవిలో దొరికిన తుమ్మకాయలతో కొన్నిసార్లు కాలం గడిపాము. మంచినీళ్ళు లేవు. పశువులు నీళ్ళు తాగే గుంటల నీళ్ళే గతి. పశువులు మల మూత్రాదులు విడిచిన ఆ నీళ్ళే వేరేప్రక్క గొయ్యితీసి వచ్చిన ఊట నీరే తాగడానికి, వండటానికి వాడుకునేవారం. పోలీసుల దాడులతో లోతట్టు అడవులకు పోవడంతో ప్రజలకు దూరమయ్యాం. అక్కడవున్న ఆరునెలల్లో 3 సార్లు మాత్రమే స్నానం జేశాం. చీర పోతులు పడ్డాయి (వైట్‌బగ్స్). నీరు దొరకని అడవులు - కొండ లోయల్లో నీటి ఊటవూరే దొనలు ఉంటాయి. అక్కడ పోలీసులు కాపలా ఉంటారు. వారు లేని సమయంలో వెళ్ళి తెచ్చుకోవాలి. పాల డబ్బా నీళ్ల తీస్తే మళ్ళీ అనే ఊరుతాయి. కడవ నిండాలంటే చాలా టైము తీసుకుంటుంది. నీటి దొన దగ్గర పోలీసులు కాపలా ఉన్నారని తెలియని కామ్రేడ్ నిమ్మగడ్డ రత్తయ్య నీళ్ళకు వెళ్ళి కాల్పులకు గురై అమరుడయ్యాడు. నేను రెండుసార్లు పోలీసు చిత్రహింసలకు గురయ్యాను. రహస్యాలు చెప్పనందున లాఠీ దెబ్బలకు, తన్నులకు మరింతగా గురయ్యాను.

అలాగే తెలంగాణా పోరాట ఉద్యమాన్ని నీరుగార్చేందుకు, పేదలకు పంచిన భూములను తిరిగి భూస్వాములపరం చేసేందుకు నెహ్రూ సైన్యం రాష్ట్రంలోకి దిగింది. అప్పుడు తెలంగాణా పోరాటానికి అండగా నిలిచేందుకు కోస్తా జిల్లాలనుంచి రావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చింది పార్టీ. ఆస్తులుంటే అమ్ముకు రమ్మని సర్క్యులర్ కూడా వచ్చింది. అయితే భూములను అమ్మితే ఊరుకోబోమని ప్రభుత్వం చెప్పింది. పైగా అలా చేయబోయినవారి పొలాలను పెనమలూరులో వేలం వేసినట్టుకూడా పత్రికల్లో వార్తలు వచ్చాయి. దాంతో నా పొలాన్ని మా తమ్ముళ్లకు రాసి వారి దగ్గర ఢబ్బు తీసుకోమని అమ్మ సలహా ఇచ్చింది. మూడు వేల రూపాయలు ఇవ్వాలని తేలింది. అయితే ఆ డబ్బు తీసుకోకముందే ఊళ్లో శత్రువుల మూలంగా విషయం తెలుసుకున్న పోలీసులు నన్ను అరెస్టు చేసేశారు.

అలా అండర్ ట్రయిల్ జైలు జీవితం, రిమాండు జీవితం, 3 శిక్షలు పడి సి క్లాసు జీవితం, డిటెన్యూ జైలు జీవితం ఇలా అన్ని రకాల నిర్బంధాలను చవిచూశాను. అన్నిటికంటె అండర్ ట్రయిల్ పోలీసు కస్టడీలో ఉండడంతో ఎప్పుడు చంపేస్తారో తెలియని మానసిక స్థితిలో బాధపడాల్సి ఉంటుంది. పిరికివాడు రోజూ చస్తాడు - ధైర్యవంతుడు ఒక్కసారే చస్తాడు. అనేది అక్కడ తెలుస్తుంది. ఎప్పుడు వదిలిపెడతారో తెలియని డిటెన్యూ జీవితంలో మనలోని అన్ని బలహీనతలు బయటపడతాయి. కొందరికి మానసిక స్థితి దెబ్బతింటుంది. తీరడానికి వీలయిన కోర్కెల కోసం పాకులాట కూడా సాగుతుంది. అసహనం ఎక్కువ అవుతుంది. కోర్కెలు విజృంభిస్తాయి. జైలు అనేది పెద్ద పరీక్షా కేంద్రం. కమ్యూనిస్టు గొప్ప దేశభక్తుడు. కార్మిక వర్గ పక్షపాతి అయినా డిటెన్యూగా పరీక్షలో నెగ్గవలసిఉంటుంది. నిర్బంధాలలో, చిత్రహింసలతో పైన చెప్పుకొన్న అన్నిరకాల జైలు జీవితంలో నిలబడ్డాను. శత్రువుకు లొంగలేదు.

కారణం 1944లో చదివిన 'లెనిన్ పల్లెటూరి పేదలు' కలిగించిన స్ఫూర్తి ఇప్పటి వరకు నిలబడి వుండడమే. అప్పుడే కాదు ముందుకాలంలో ఆ స్ఫూర్తిని నిలబెట్టుకుంటాను. అంతేకాదు. లెనిన్-పల్లెటూరి ప్రజలు' చదవండబ్బాయ్' అంటూ ఈ స్ఫూర్తిని మరెందరికో పంచే ప్రయత్నం కూడా చేశాను. 65 సంవత్సరాలుగా ఎంతోమంది రైతుసంఘం మిత్రులకు ఈ మాట చెప్పాను.

★

నన్ను పేదప్రజలవైపు పనిచేసేలా స్ఫూర్తి నింపిన 'లెనిన్- పల్లెటూరి పేదలు' పుస్తకాన్ని నా పదహారవయేట చదివాను. మొదటిసారి చదివినప్పుడు పూర్తిగా అర్థంకాలా! మళ్లీ నిదానంగా చదివాను. 1944వ సంవత్సరంలో ఆ పుస్తకం నా చేతికొచ్చిన సంఘటన ఇప్పటికీ నాకు బాగా గుర్తుంది. అప్పట్లో నెలకుదిటి నాగేశ్వరరావుగారు నాకు రైతుసంఘం గురించి చెప్పి 200 సభ్యత్వ రసీదు కాగితాలు అందించారు. వాటితోపాటు ఒక చిన్న పుస్తకం నా చేతిలో పెట్టి "ఇది రైతులకు ఉపయోగపడుద్దయ్యా. రైతుసంఘంలో పనిచేసేవాళ్లు చదవాలి" అన్నారు. దాని ఖరీదు పావలా. వెంటనే చెల్లించాను. రైతులు, పేదరైతులు, ధనిక రైతులు, భూస్వాముల స్వభావం ఎలా వుంటుంది? మనం ఎవరి తరపున పనిచేయాలి? అనే విషయాలను సూటిగా అర్థమయ్యేలా చెప్పిందీ పుస్తకం. అది చదివాకే "మనం పేద రైతులకోసం పనిచేయాలి. మధ్య తరగతి రైతులను కలుపుకుపోవాలి. భూస్వాములకు వ్యతిరేకంగా పనిచేయాలి" అనుకున్నా. ఈ విధంగా ఆలోచింపచేసిన పుస్తకమే 'లెనిన్-పల్లెటూరి పేదలు'.

కవిత్వము

ఆకాశమంత....

మధుసూదనరావు



ఒక్క పిలుపుతో అయ్యా అంటూ సాదరంగా
బరువు పంచుకునే వాడు!
తన రుమాలు తీసి సీటు దులిపి సేదదీరాక
ఎక్కడికని అడుగుతూ -ఎక్కడెక్కడి
విషయాలు చెప్పేవాడు!
గంపెడు పుస్తకాల బ్యాగుల్లోంచి
గుప్పెడు అక్షరాల సుగంధంకోసం
బడి వాకిలి వరకూ భద్రంగా చేర్చేవాడు!
తన రెండు కాళ్ళూ - మూడు పెద్ద చక్రాలు
తన లోకంగా... తన గుండె చప్పుడుగా
కల్మషంలేని గాలి పీల్చేవాడు!
ఎంత ఆత్మీయత -వాడి చేతల్లో
ఎంత సాంత్వన -వాడి మాటల్లో
వాడితో పరుగెడుతుంటే
కాలమే ఆగిపోయేది!
వాడితో మనసు పంచుకుంటుంటే
దూరమే తరిగిపోయేది!
రైల్వేస్టేషన్ వద్దా... గుడి వద్దా... బడి వద్దా
బస్టాండు దగ్గరా... మందు అంగడి దగ్గరా
వాడి ఓపిక... భద్రంగా చేరతామనే
భరోసా ఇచ్చేది!
రెండురూపాయల వాడి సేవలాగే
ఊపిరి సైతం.. నిర్మలంగా ఊసులాడేది!
వాడి జీవన చక్రాలపై కాలుమోపిన
చిన్న చక్రాల భూతాలు.. వాడి జీవితాన్నే
పంక్చర్ చేశాయి!
మనిషి తనవు పరిమళాన్ని మంటగలిపాయి!
కాళ్ళు నమ్ముకున్న వాడి జీవితాన్ని
కళ్ళు లేకుండా చేశాయి!
హృదయ వీధుల్లో ఉత్సాహంగా
పయనించిన ముచ్చటైన రథం -దాని రాజు
బతుకును దుర్భరం చేశాయి!
గుండె గదిలో మానవీయ పరిమళంతో
విహరించిన విహంగమా!
మళ్ళీ కనిపించవూ....
మాటకూ..... మానవీయ స్పర్శకూ
ఆకాశమంత అర్థాన్నివ్వవూ!!

★

ఋతుసంహారం

ఎస్. వేణుగోపాల్

కాళిదాసు కావ్యం కాదిది
కమ్మని కలలా ఒదిగిపోవటానికి
శీతోష్ణస్థితి వ్యత్యాసాల సంగమమే
సుఖదుఃఖాల సహజీవనం!
వార్ధక్యపు వర్ష ఋతువు
అనుభవాల వర్షం కురిపిస్తుంది
ఆయా నేలల సారాన్ని బట్టి
బతుకు పంట పండుతుంది
గ్రీష్మం గతిస్తేనే
వసంతం వరిస్తుంది
ఒక సమస్యను సాగనంపితేనే
ఒక సంతోషాన్ని స్వాగతించగలము
హిమశీతల హేమంతంలో చలిమంట వెచ్చదనంలా
సమస్యల సాంగత్యంలోనే
పరిష్కారాల పరమానందం దాగుంది
ఆకురాలు కాలం ఆవేదనకు ఆనవాలు కాదు
చిగురించే ఆశల చిహ్నం
చైత్రమాసంలో స్వాతి చినుకులు
అశ్వయుజంలో అకాల వరదలు
అనుకోని ఆవేదనకు ఆగమన చిహ్నాలే!
అయినా అశాశ్వతాలే!
ఒడుదుడుకుల ఓనమాలు దిద్దిస్తుంది
గ్రీష్మం చెలిమిలో
కష్టాల కొలిమిలో
అనుభవాల ఆయుధం సానబడుతుంది
చిరునవ్వు అనే ఖడ్గంతో చిరాకు, చీదరింపులను ఛేదిస్తూ
ఋతుసంహారం సాగిస్తేనే
స్థితప్రజ్ఞత సిద్ధిస్తుంది
సర్వానుభూతుల సమన్వయంలోనే
సకల సంతోషాలు దాగున్నాయి

★

మసాలాతో

పచ్చిపప్పుతో

వంకాయ స్పెషల్



అల్లం-పచ్చిమిర్చితో

కావలసిన వస్తువులు

వంకాయలు-కిలో, ఉప్పు-తగినంత, పెద్ద ఉల్లిపాయలు-2 , పోపుసామాను, పచ్చిమిరకాయలు- 10, మినపప్పు, ఆవాలు, జీలకర్ర, వెల్లుల్లి, కరివేపాకు, నూనె-100 గ్రాములు.

తయారుచేసే విధానం

ముందుగా ఉల్లిపాయలు ముక్కలు కోసి పక్కన పెట్టుకోవాలి. ఒక గిన్నెలో నీళ్ళు తీసుకోవాలి. వంకాయలను సన్నగా చీలికలుగా చిన్న ముక్కలు చేసి నీళ్ళలో వేసుకోవాలి (వంకాయలు కసరెక్కకుండా). బాండీలో నూనె పోసి కాగిన తరువాత పోపు సామాను, కరివేపాకు వేయాలి. తర్వాత ఉల్లిముక్కలు వేసి కొద్దిగా వేగనివ్వాలి. ఆ తర్వాత వంకాయ ముక్కలు వేసి తిప్పుతుండాలి. ఈలోపు అల్లం, పచ్చిమిర్చి, ఉప్పు మెత్తగా నూరుకోవాలి. ముక్కలు కాస్త వేగాక అల్లం పేస్టు వేసి బాగా కలియబెట్టాలి. ఇంకా కొంచెం సేపు వేగనిచ్చి దింపి మూతవేయాలి. తినబోయేముందు దీన్ని బాగా కలియబెట్టి వడ్డించుకుంటే బాగుంటుంది.

పచ్చి శనగపప్పుతో

కావలసిన వస్తువులు

వంకాయలు -కిలో, పాలడబ్బా తలకొట్టి శనగపప్పు(బఠాణీలు), పెద్ద ఉల్లిపాయలు -2, నూనె- 100 గ్రా, పచ్చిమిర్చి- 50 గ్రా, పోపుసామాను, అల్లం ముక్క -2 అంగుళాలు, కరివేపాకు రెబ్బలు-3, ఉప్పు - తగినంత.

తయారుచేసే విధానం

ముందుగా మిరపకాయలు, అల్లం, ఉప్పు రెండు కరివేపాకు రెబ్బలు వేసి నూరిపెట్టుకోవాలి. శనగపప్పుగాని బఠాణీలుగాని ముందు రాత్రి నానబెట్టుకోవాలి. లేకపోతే పొద్దున్న వాటిని కడిగి గిన్నెలో వేసి ఉడికించి పెట్టుకోవాలి. ఉల్లిపాయలు చిన్న ముక్కలు చేసి పక్కన పెట్టుకోవాలి. పచ్చిమిరపకాయలు, అల్లం, ఉప్పు మెత్తగా దంచిపెట్టుకోవాలి. లేకపోతే అల్లం, పచ్చిమిరపకాయలు సన్నగా ముక్కలు చేసిపెట్టుకోవాలి. వంకాయలు చిన్న చీలికలుగా ముక్కలు చేసి నీళ్ళలో వేసి పెట్టుకోండి. బాండీలో నూనె వేసి కాగాక పోపు పెట్టాలి. ఉల్లిముక్కలు వేసి కొంచెం వేయించండి. తరువాత వంకాయ ముక్కలువేసి కొంచెం వేగనివ్వాలి. తరువాత బఠాణీలు వేసి అల్లం, పచ్చిమిర్చివేసి వేయించుకోవాలి (అల్లం, మిర్చి ఉప్పు ముద్దయితే పరవాలేదు. ముక్కలు కోసి అయితే వేరేగా తగినింత ఉప్పువేసి వేయించుకోండి). ఈ కూర చపాతీల్లోకి బావుంటుంది.

మసాలాతో

కావలసిన వస్తువులు

వంకాయలు -కిలో, ఎండుమిరపకాయలు-తగినన్ని, పచ్చిశనగపప్పు-చారెడు, అల్లం - అంగుళం ముక్క, వెల్లుల్లి గర్భాలు- 5, ధనియాలు-1 కప్పు, నూనె -150 గ్రాములు, జీలకర్ర -పెద్ద స్పూను, కరివేపాకు- 4 రెబ్బలు.

తయారు చేసే విధానం

పచ్చిశనగపప్పు, ధనియాలు, జీలకర్ర దోరగా వేయించుకోవాలి. అల్లం,వెల్లుల్లి, ఉప్పు, కరివేపాకు వేసి అన్నీ పొడుం చేసి పక్కన పెట్టుకోవాలి. వంకాయలు నీళ్ళలోకి సన్నగా కోసిపెట్టుకోవాలి. బాండీలో నూనెవేసి కాగిన తరువాత వంకాయ ముక్కలు వేసి సన్నసెగ మీద వేయించుకోవాలి. ఇది కాస్త వేగిన తరువాత నూరిపెట్టుకున్న పొడిని వేసి అడుగంటకుండా తిప్పుతూ వేయించుకోవాలి. ఇది బాగా వేగిన తరువాత అన్నంలో వేసుకొని తింటే బాగుటుంది. నెయ్యి కూడా ఉంటే ఇంకా బాగుంటుంది.

శనగపిండితో

కావలసిన వస్తువులు

వంకాయలు- కిలో, ఉప్పు -తగినంత, పెద్ద ఉల్లిపాయలు-2, శనగపిండి-150 గ్రాములు, అల్లం ముక్క-2 అంగుళాలు, నూనె-150 గ్రాములు, పచ్చిమిర్చి- తగినన్ని, పోపు సామాను, కరివేపాకు

తయారు చేసే విధానం

ముందుగా వంకాయలను నీళ్ళలోకి సన్నగా ముక్కలు కోసి పెట్టుకోవాలి. ఉల్లిపాయలు కూడా సన్నగా ముక్కలు చేసికోవాలి. బాండీలో నూనె వేసి పోపు పెట్టుకోవాలి. తరువాత ఉల్లిపాయ ముక్కలు వేసి వేయించుకోవాలి. అవి కొంచెం వేగిన తరువాత వంకాయ ముక్కలు వేసి వేయించుకోవాలి. ఇది కూడా కొంచెం వేగిన తరవాత అల్లం, పచ్చిమిరపకాయలు, కొంచెం ఉప్పు వేసి వేయించుకోవాలి. ఇంకొంచెం వేగిన తరువాత మిగిలిన ఉప్పువేయాలి. సెనగపిండిలో కలిపి నీళ్ళు పోసి గరిట జారుగా పిండి ఉండకట్టకుండా కలిపి ఈ ముక్కలలో వేసి తిప్పాలి. అవసరమైతే కొద్దిగా నీళ్ల పోసుకోవచ్చు.

శనగపిండితో



అల్లం పచ్చిమిర్చితో

సమ్‌థింగ్ స్పెషల్



బెరళ్లూ... కొమ్మలు... ఆకులూ

- డా॥కాకర్లమూడి విజయ్

మనం తినే ఆహారపదార్థాలలో కొన్ని రకాల బెరళ్లూ, కొమ్మలూ, ఆకులూ తమకంటూ ఒక ప్రత్యేకతను సంతరించుకున్నాయి. ఇప్పటిమాట కాదిది. పూర్వకాలం నుంచీ వాటికంత ప్రాధాన్యత వుందిమరి. అసలు కొన్ని రకాల వంటకాలకు అవి లేకపోతే రుచే లేనట్టనిపిస్తుంది. ఇంతకీ అవేంటో...వాటి పుట్టుక ఏంటో...ఉపయోగాలేంటో లైట్‌గా చెప్పకుందామా!

ఒక చెట్టు బెరడు క్రీ.పూ. దాదాపు 2800 సంవత్సరాల క్రితం నుండీ చైనీయుల ప్రస్తావనల్లో కనిపించేది. అది ఈ నాటికీ మన వంటకాల్లో కనిపిస్తోంది. అదే దాల్చిన చెక్క. ఆంగ్లంలో 'సిన్నామోన్'గా పిలువబడే ఈ చెట్ల బెరడు ఒక ప్రత్యేకమైన సుగంధ ద్రవ్యంగా ప్రాచుర్యం పొందింది.

ప్రాచీన కాలంనుండీ దాల్చిన చెక్కను దగ్గు, గొంతు గరగరకి ముందుగా వాడేవాళ్లు. మాంసం వండేటప్పుడు దానినుంచి బ్యాక్టీరియాను దూరం చేసేందుకు కూడా దాల్చిన చెక్కను వాడేవారు. పైగా ఘాటైన ఈ బెరడు వాసనతో మాంసపు నీచు వాసన పోయేది. బహుశా ఇదే కారణంతో ఇప్పటికీ మసాలా దినుసులలో దాల్చిన వాడకం జరుగుతోంది.

పూర్వకాలం ఈ బెరడు ముక్కల కోసం యుద్ధాలే జరిగాయి. కొన్ని ప్రాంతాలలో దీనిని 'ధనం'గా చలామణి చేసేవారు. క్రీ.శ. మొదటి శతాబ్దంలోనే 350 గ్రాముల దాల్చిన చెక్కకు సుమారు 5 కిలోల వెండికున్నంత విలువ వుండేదట!

దాల్చిన చెట్ల సాగు శ్రీలంకలో ఆవిర్భవించినప్పటికీ మన కేరళ, బంగ్లాదేశ్, బ్రెజిల్, ఈజిప్ట్ వంటి దేశాలలోనూ వ్యాపించింది. అయితే దాల్చిన జన్మస్థలమైన శ్రీలంక నుండే ప్రపంచ ఉత్పత్తిలో 90% వస్తుంది.

వంటకాలలో, ప్రత్యేకించి మాంసాహారపు వంటకాలలో దాల్చినని మసాలా దినుసుగా వాడతారు. అనేక రకాల ఇతర వంటలలోనూ దీని వాడకం పరిచయమే. మెక్సికోలో దాల్చినని చాక్లెట్ తయారీలో ఉపయోగిస్తారు. అలాగే స్వీట్లు, టీ తయారీలో కూడా.

దాల్చినని డయాబెటిస్, కీళ్ళనొప్పులు, కొలెస్టరాల్ సమస్యలు, దగ్గు, జలుబు వంటి ఆరోగ్య సమస్యలను నివారించడానికి కూడా వాడుతుంటారు.

అలా బెరడుని వాడుకుంటే, భూమిలోని కొమ్మలను కూడా వంటల్లో వాడేస్తాం మనం. అటువంటి కొమ్మల్లో ముఖ్యమైనది అల్లం. అల్లం నేల లోపలి నుండి వచ్చినా అది కొమ్మే. అల్లం ఆసియా ప్రాంతంలోనే జన్మించింది. మన దేశంతోపాటు పశ్చిమ ఆఫ్రికాలో కూడా అల్లం సాగు జరుగుతుంది.

దీనిని దాదాపు అన్ని వంటకాలలో, ప్రత్యేకించి మాంసాహార వంటల్లో విరివిగా వాడతారు. అల్లాన్ని అల్లం మురబ్బా



లాగానూ, టీలోనూ, పచ్చడిగానూ ఇలా అనేక రూపాలలో వాడుకుంటారు. వియత్నాంలో అయితే అల్లం మొక్క ఆకుల్ని కూడా కూరల్ని అలంకరించడానికి (గార్నిష్) వాడతారు.

పాశ్చాత్య దేశాలలో అల్లాన్ని తీపి వంటకాల్లో వాడటం విశేషం. ఇక అనేక ఆరోగ్య సమస్యలకు అల్లం పరమ ఔషధం. అజీర్తి నుండి వికారం వరకూ ఈ అల్లాన్ని ఉపశమనం కోసం వాడతారు. పైత్య నివారణకు, కడుపునొప్పికి కూడా అల్లం మంచి మందు. అలాగే శ్వాసకోశ సమస్యలకూ అల్లం మంచి మందు. ఆరు నెలల పాటు అల్లం, రసాన్ని వాడితే కీళ్ల నొప్పులు తగ్గుతాయని అంటారు. అయితే అల్లాన్ని పరిమితంగానే వాడాలి. అధికంగా తీసుకోవడం వలన చాలా సమస్యలు ఉత్పన్నమౌతాయి. అల్లాన్ని రెండేళ్లకంటే తక్కువ వయసున్న పిల్లలకి వాడుకూడదు. సాధారణంగా ప్రతి రోజూ 4 గ్రాములకంటే ఎక్కువ మోతాదులో అల్లం తీసుకోకూడదు.

అల్లం వల్ల లాభాలు

జలుబుని తగ్గిస్తుంది. జీర్ణశక్తి పెంపొందిస్తుంది.

- శ్వాసకోశ వ్యాధులను తగ్గిస్తుంది.
- నోటి దుర్వాసన తొలగిస్తుంది.
- ప్రయాణాల్లో వికారాన్ని తగ్గిస్తుంది.
- తలనొప్పి, డయేరియాని నివారిస్తుంది.
- కడుపు ఉబ్బరాన్ని నివారిస్తుంది.

పలావ్ ఆకు

మనం అచ్చంగా తినకపోయినా కూరల్లో ఎక్కువగా కరివేపాకు వాడుతుంటాం. పైగా దాన్ని తీసి పారేస్తుంటాం కూడా. అలా కేవలం వాసనకి మాత్రమే ఉపయోగించి తీసి పారేసే మరో ఆకు పలావ్/ బిర్యానీ ఆకు. తేజ్‌పత్తా అని కూడా పిలిచే ఈ ఆకుని ఆంగ్లంలో బే లీఫ్ అంటారు.

ఆసియాలో జన్మించిన ఈ ఆకు టర్కీలో అధికంగా పండుతుంది. అలాగే ఫ్రాన్స్, భారత్, ఇటలీ, రష్యాలో కూడా ఈ ఆకు లభిస్తుంది. మన దేశంలోనే కాకుండా మెడిటరేనియన్ వంటకాలలో - ప్రత్యేకించి సూప్‌లలోనూ మాంసాహార వంటకాలలోనూ అధికంగా ఈ ఆకుని వాడతారు. సాధారణంగా ఆకు ఎండిన తరువాత వంటలలో వేస్తారు. అయితే పొడిచేసిన ఆకులనుండి మరింత సువాసన విడుదలౌతుంది.



వంటకాలలో వేసిన ఆకుని తినేసినా ప్రమాదం ఏమీ వుండదు. అయితే అవి చాలా గట్టిగా వుండటంతో తినడానికి అంతగా అనువుగా వుండవు.

ఈ ఆకులను వైద్యంలో కూడా వాడతారు. రక్తపోటు తగ్గించడానికీ, అల్సర్లు తగ్గించడానికీ వాడతారు. ఈ ఆకుల నూనెలో యూజినాల్ అనే పదార్థం వుంటుంది. నూనెని నొప్పులు, బెణుకులు తగ్గించడానికి వాడతారు.

✶

సీరియల్

గని

<u>జరిగినకథ:</u>

బికాస్‌కు పెళ్లిసంబంధం చూస్తాడు పెళ్లిళ్ల పేరయ్య. అందుకు అతని అక్కాబావలు ఎంతగానో సంతోషిస్తారు. తమ్ముడు ఒక ఇంటి వాడైతే చూసి సంతోషించాలన్న కోరిక తీరబోతోందన్న ఆలోచనే ఆమె సంతోషానికి కారణం. మరోవైపు గనులను జాతీయం చేస్తే బావుంటుందన్న ఆలోచన కార్మికులకు ఆశ్చర్యంగానూ, ఆనందంగానూ వుంటుంది. ఇంతలోనే ఎన్నెన్నో సందేహాలు వారి మదిలో మెదులుతాయి. గని యాజమాన్యం చూస్తుండగా తాము రెప్పలు మూసి తెరిస్తే చాలు, నిద్రపోయినట్టు పరిగణించి జీతంలో కోత విధించేస్తారు. ఇలాంటి పరిస్థితుల్లో గనుల్ని జాతీయం చేయాలని ఉద్యమిస్తే ఇంకేమైనా ఉందా? అన్నది వాటిలో ఒకటి. అందుకు మునిలాల్ మంచి సమాధానమే చెప్తాడు. తాము మాత్రమే ఉద్యమించడం లేదనీ, దేశవ్యాప్తంగా గని కార్మికులందరూ ఉద్యమిస్తున్నారనీ, కార్మికపక్షం వహించే రాజకీయ పక్షాలు కూడా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయనీ అంటాడు. పైగా తమ బానిస బతుకుల్లో మార్పు రావాలంటే ప్రైవేటు యాజమాన్యం నుంచి విముక్తి పొందాల్సిందేనంటాడు. ఆ తర్వాత...



తమిళ మూలం : **కె. చిన్నప్పభారతి**

అనువాదం : **వి. వెంకటేశ్వర**

(ఇరవై మూడవ భాగం)

"**ఉ**ద్యమం అంటూ ఏదో మాట్లాడారు గదా. ఉద్యమం అంటే ఏమిటి నాన్నా?

వేటగాడి పిల్లాడికి కుందేలు ఎక్కడ నక్కుతుందో తెలియకుండా ఉండదు. అలాగే ఉద్యమించే కార్మికుల పిల్లలకు ఉద్యమ స్పృహ కలగడం సహజం కాబోలు!

"శ్రమజీవులు తమ శ్రమకు తగిన ప్రతిఫలం ఇమ్మని యజమానిని అడగడం" అన్నాడు మునిలాల్.

"అదెలా అడగడం".

"గనిలోనికి వెళ్ళి బొగ్గును వెలికి తీసేది మనమే కదా. దాన్ని అమ్మడం ద్వారానే కదా యజమాని బంగారు మేడలు కట్టుకోగలుగుతున్నాడు. ఆ సంపదకు మూలం మన శ్రమే కదా. అందుకనే, మనకు న్యాయంగా రావలసిన దాన్ని మనకు ఇమ్మని అడగడం"

"ఎందుకు ఇవ్వనంటాడు?"

"అలా ఇచ్చేస్తే వాళ్ళు కూడా మనలాగా నడిచి వెళ్ళాల్సి ఉంటుంది. రోజూ నొప్పులతో అవస్థ పడాలి. గుడిసెలో బతకాలి. మనలాగా ఎముకల గూడులా తయారవ్వాలి."

"మ్మన డబ్బులతో వాళ్లు నిగనిగలాడుతున్నారు. అవునా నాన్నా?"

"అవును"

"మనం అందరం కలిసి వెళ్ళి అతడి చేతుల్లోంచి డబ్బు లాక్కుంటే మేలు"

" వాళ్ళ దగ్గర రౌడీ మూకలు ఉంటాయి. అధికార యంత్రాంగం అండదండలు ఉన్నాయి. మనల్ని కాల్చిపాడేస్తారు. "ఉద్యమం లేవదీస్తే మాత్రం కాల్చేయకుండా ఊరుకొంటారా?"

ఏం చెప్పాలో తోచలేదు మునిలాల్‌కు. కాస్త ఆలోచించి చెప్పాడు.

"కాల్చి పారేస్తారు".

"మరి ఉద్యమం ఎలా కొనసాగుతుంది?"

"ఎవరూ గనిలోకి వెళ్ళి పని చేయకూడదు. అప్పుడు యజమాని రాబడి తగ్గిపోతుంది. దాంతో పొగరు అణుగుతుంది".

"అప్పుడు ఇచ్చేస్తారా?"

"ఇవ్వరు. మనకన్నా దీనస్థితిలో ఉండే అన్నార్తుల్ని పట్టుకొని, వాళ్ళతో పని చేయిస్తారు. మనం దీన్ని అడ్డగిస్తాం. పోలీసులు మనల్ని చితక్కొడతారు. కాల్చి పారేస్తారు".

"అలా అయితే ఉద్యమం ఏమవుతుంది?

"ఒక యోధుడు మరణిస్తే వేలకొలది ప్రభవిస్తారు. ప్రాణాలొడ్డి పోరాటం చేస్తారు. వాళ్ళు అందర్నీ కాల్చేయలేరు కదా? ఎట్టకేలకు గెలుపు మనల్నే వరిస్తుంది."

"అప్పుడు మనకు మంచి తిండి, మంచి బట్టలు, మంచి ఇల్లు లభిస్తాయా?"

"లభిస్తాయి".

"అలా అయితే నేను కూడా ఉద్యమంలో చేరతాను" అంటుండగానే మునిలాల్ భార్య వచ్చింది. చాల్చాలు, అప్పుడు పాలూతేనే వెల్లువగా ప్రవహిస్తాయి, దోసిళ్ళ కొద్దీ తాగొచ్చు. ప్రస్తుతానికి మాత్రం మాడిపోయిన రొట్టె తినాల్సిందే" అంది హేళనగా.

అప్పటిదాకా కాస్త తెరపిచ్చిన ఆకాశం మళ్ళీ మేఘావృతమైంది. దిక్కులు పిక్కటిల్లేలా గర్జించాయి. మేఘాలు ఆకాశంలో ఎగురుతోన్న గాలిపటం తాలూకు దారంలా వాన చినుకులు ఒకదాని వెంబడి మరొకటి వరుస కట్టాయి. అంతలో గాలి వేగాన్ని తాళజాలని చినుకులు తెగిన గాలిపటంలా అటూ ఇటూ చెదిరిపోయాయి. బొగ్గు మరకలు నిండిన తెల్లని వస్త్రాన్ని పిండుతున్నట్లు మబ్బు తునకలు బూడిద రంగులోకి మారాయి. వాన కురవసాగింది.

18

పగలు తక్కువ, రాత్రి సమయం ఎక్కువ ఉండే శీతాకాలం. తొలిజాము వేళ. చల్లబడిన నేలలోంచి వెలువడుతోన్న ఆవిరి తాలూకు పలుచని పొర. పొయ్యి రాజేసిన గుడిసెల్లోంచి వెలువడుతోన్న పొగ వాయు మండలమంతా కమ్ముకొని పొగమంచేమో అనే భ్రాంతి కలిగిస్తోంది. కొద్దిగా పసిడివన్నె కలగలిసిన రక్తనదిలా మేఘాల్ని చీల్చుకొని గగనతలమంతా అరుణారుణ కాంతి ధార, ఏపుగా పెరిగిన వృక్షాల మీద పడుతోన్న వెలుగు, కంకరబాటలాంటి పొడవాటి నీడల్ని ప్రసరిస్తోంది. ఏటి దాపుల ఉన్న పొదరిళ్ళలోంచి బాతులు కర్ణకఠోరంగా అరుస్తున్నాయి. గుడిసెల్లో కార్మికుల కుటుంబీకులు గోతాలు కప్పుకొని గజగజ వణుకుతూ పడుకొన్నారు.

చంచల్ కుమార్ కూతురి పేరు శివకుమారి. ఆమెకు కొద్ది రోజులుగా అప్పుడప్పుడు జ్వరం వస్తోంది. ఎవరైనా చేతబడి చేసి ఉండాలి. లేదంటే శివకుమారి ఏదైనా అపరాధం చేసి దైవానికి ఆగ్రహం కలిగించి ఉండాలి. అందువల్లే ఇలా జ్వరం వస్తోందని శివకుమారి తల్లి చంపాదేవికి అనుమానం. పొరుగింటావిడ ఓ సంఘటన గురించి చెప్పింది. ఆమె బంధువులమ్మాయికి ఇలాగే

తరచూ జ్వరం వస్తుండేది. ఆమె భర్త పూజారిని సంప్రదించాడు. పూజారి "ఒంటికి పడని ఆహారం తిని ఉండాలి. లేదంటే కనుచీకటి వేళ దేన్నయినా చూసి జడుసుకునైనా ఉండాలి" అన్నాడు. భర్త ఈ మాటలు చెప్పగానే ఆ అమ్మాయి "అవును. పనిచేయడానికి వెళ్ళిన చోట ఓ మామిడికాయ దొంగతనంగా కోసి తిన్నాను" అంది. "గుడి ప్రాంగణంలో వున్న మామిడిచెట్టు నుంచి కాయ కాజేసినందువల్లే ఇలా తరచూ జ్వరం వస్తోందని పూజారి చెప్పాడు. ఇప్పుడు వాళ్లు పూజారి చెప్పిన మేరకు పాప పరిహారం చేసుకొంటున్నారని చెప్పింది పక్కింటావిడ. అంతే గాకుండా ఇలాంటి జబ్బులు మందులకు లొంగవు. మాంత్రికులు మాత్రమే వీటిని నయం చేయగలరు" అని కూడా చెప్పింది.

భయస్తులకూ, దరిద్రులకూ ఆసరాగా నిలుస్తారు. దేవుడి అనుగ్రహం పొందిన మాంత్రికులు తమను ఆశ్రయించిన వ్యక్తుల భయాన్ని, బలహీనతల్ని, మూఢ విశ్వాసాల్ని పెంచి పోషించడం పట్ల వీళ్ళు ప్రత్యేక శ్రద్ధ వహిస్తారు. సామాన్య ప్రజల బలహీనతలోంచి పుట్టిన నమ్మకాలూ, భద్రతారాహిత్యం తాలూకు భయమూ తమ కల్తీ బతుకులకు జీవగర్రలు గదా!

పొరుగింటావిడ చెప్పిన మాంత్రికుడి దగ్గరికి శివకుమారిని తీసుకెళ్ళింది చంపాదేవి.

మాంత్రికుడు వేపమండలు చేతబట్టుకొని పూర్వాభిముఖంగా నిలుచున్నాడు. చంపాదేవి బిడ్డను చంకలో పెట్టుకొని నిలుచుంది. మాంత్రికుడు పెద్దగా ఏవో ధ్వనులు చేస్తూ వేపాకుల్ని బిడ్డ తల చుట్టూ మూడు సార్లు తిప్పి దూరంగా విసిరేశాడు. ఏదో సణిగాడు. వెక్కివెక్కి ఏడుస్తోన్న బిడ్డ మెల్లమెల్లగా ఏడుపు ఆపి, మాంత్రికుడి చేష్టల్ని కుతూహలంతో చూడసాగింది. తనకు వినోదం కలిగించడానికి ఓ హాస్యగాడు దొరికాడన్న సంబరంతో కాబోలు, అతడు విసిరేసిన వేపాకు కట్టల్ని పట్టుకోవడానికి ప్రయత్నించింది. మాంత్రికుడ్ని చూసి బోసినవ్వు నవ్వింది.

తల్లి మనసులోని బాధ క్రమేపీ తగ్గుముఖం పట్టి, ఆమె ముఖంలో ఓ దరహాసరేఖ కనిపించింది.

బిడ్డ మామూలు స్థితికి వచ్చింది. తల్లి పాలు తాగసాగింది.

మాంత్రికుడు తను చెబుతోన్న మంత్రాలు ఆపి ఓ వేపాకు కట్టలోంచి కొన్ని మండలు తీసి బిడ్డ ముఖం వద్ద పైకీ కిందికీ ఊపుతూ, పారిపో! దెయ్యమా, పారిపో " అంటూ ఆదేశించాడు.

బిడ్డ ఏడుపు నిలిపి, పాలు తాగుతుండడం చంపాదేవికి సంతోషం కలిగించింది. తన మంత్రానికి జడిసి దెయ్యం పారిపోయిందని మాంత్రికుడికి తృప్తి. తన పసిమనసుకు ఆహ్లాదం కలగడంతో మాంత్రికుడి చేష్టల పట్ల పాపాయికి కుతూహలం.

విజయగర్వం ఉట్టి పడుతోన్న స్వరంతో మాంత్రికుడు అడిగాడు" మునిసంజెవేళ ఇంటిముందర నిలుచుకుని బిడ్డకు బువ్వ తినిపించావా?"

ఇంటి ముందర వీధిలో తిరుగాడే కుక్కనో, కోడినో చూపిస్తూనో, పిల్లల చిలిపి చేష్టల్ని చూపిస్తూనో పాపాయికి బువ్వ తినిపించడం ఆమెకు అలవాటు. పల్లెల్లో అది పరిపాటి. ఆమె అతడి ప్రశ్నకు ఔనని జవాబు చెప్పింది.

అతడి ముఖం విప్పారింది. "పిల్లలపై దుష్టశక్తులదృష్టి పడే సమయమది. అలాంటి సమయంలో పిల్లల్ని వీధిలోకి తీసుకొచ్చి తినిపించడం మంచి పద్ధతి కాదు" అన్నాడు మందలింపు ధోరణిలో. "రేపొద్దున రండి, నయమైపోతుంది. కొంత కాలంగా పీడిస్తోన్న దెయ్యమైతే మాత్రం, వదలగొట్టడానికి వారం, పది రోజులు పట్టొచ్చు" అన్నాడు.

మాంత్రికుడు చేతులు సాచి డబ్బు తీసుకోడు. అలా స్వీకరిస్తే మంత్రం పనిచెయ్యదని సంప్రదాయం. అందుకని అమ్మవారి పటం ముందు ఓ హుండీ పెట్టాడు. అతడి వద్దకు వచ్చేవాళ్లు తమ శక్తి మేరకు ఎంతోకొంత డబ్బు హుండీలో వేస్తారు. మరీ బీదవాళ్ళు డబ్బులేమీ వేయకుండానే వెళ్ళిపోవడం కూడా కద్దు. వైద్యుడి దగ్గరకు వెళ్తే రుసుము చెల్లించక తప్పదు. రోగిని అస్పత్రిలో చేర్చాల్సి వస్తే, ప్రాణాలతోనో, శవంగానో తాకట్టు పెట్టినట్టు అక్కడే వదిలిపెట్టి, ఎవరి దగ్గరయినా అప్పుచేసి, ఆ డబ్బుతో విడిపించుకు రావాలి. వైద్యం చాలా ఖర్చుతో కూడుకొన్న వ్యవహారం కావడం వల్లేనేమో జనం మాంత్రికుల్ని ఆశ్రయిస్తున్నారు.

పగలల్లా పనిచేసి, సాయంత్రం ఇల్లు చేరిన చంచల్ కుమార్ అమ్మాయికి ఎలా ఉందో అన్న ఆందోళనతో భార్యను అడిగాడు "పాపాయికి ఎలా ఉంది?"

మాంత్రికుడ్ని చూడగానే పాపాయి ఏడుపు ఆపి, కేరింతలు కొట్టడం గురించి పూసగుచ్చినట్టు ఏకరువు పెట్టింది చంపాదేవి. పొద్దుట్నుంచి సాయంత్రం దాకా హాయిగా ఆడుకొంటోందని కూడా చెప్పింది.

ఆమె మాటలు ఆనందం కలిగించినా, సాయంత్రం దాకా అనడం వల్ల అతడికి కాస్త అనుమానం కలిగింది.

"మళ్ళీ జ్వరం వచ్చిందా?

"అబ్బే, అదేం కాదు. కొద్దిగా వెచ్చగా ఉన్నట్టుంది."

అతడు ఆందోళనతో పాపాయిని తాకి చూశాడు. ఒళ్ళు కాలిపోతోంది. అతడిక్కూడా దైవం మీదా, మాంత్రికుల మీదా గురి ఎక్కువ. అయితే, మాంత్రికుడి దగ్గరకు మాత్రమే కాకుండా వైద్యుడి దగ్గర కూడా తీసుకెళ్తే రెంటిలో ఏదో ఒకటి ఫలించక పోతుందా అని అతడి అభిమతం. అతడు తటపటాయిస్తూనే అన్నాడు. "డాక్టరుకు కూడా చూపిద్దాం. అమ్మాయి ఎన్నాళ్ళిలా ఇబ్బంది పడుతుంది?"

ఆమె "డబ్బు ఎక్కడ్నుంచి తెస్తారు?" అని అడిగింది.

"ఆవును, డబ్బుతో ప్రమేయం లేని వైద్యమూ ఆకలి బాధ తెలియని కడుపూ ఉంటేనా....!"

అమ్మాయి "నాన్నా" అని సన్నగా పిలిచింది.

చంచల్ కుమార్ బిడ్డ తల తన ఒళ్ళో పెట్టుకొని ముద్దు పెట్టాడు. కన్నీళ్ళు, బిడ్డ ఒళ్ళో పడ్డాయి.

"నాన్నా! జ్వరం తగ్గిపోతుందా?"

అతడి వద్ద జవాబు లేదు. అయినా బిడ్డకు ఊరట కలిగిస్తూ చెప్పాడు "తగ్గిపోతుందమ్మా, భగవంతుడు ఎప్పుడూ బీదవాళ్ళ పక్షమే ఉంటాడు".

బిడ్డ కళ్ళు మూసుకొంది.

పేదరికం నుంచి ఏర్పడిన నిస్సహాయత వాళ్ళను వెంటాడుతోంది.

19

ఆ రోజు రాత్రి, గని యాజమాన్యానికి తమ భూముల్ని అప్పగించిన రైతులతో సమావేశం ఏర్పాటు చేశాడు బికాస్. గనిలో తన పని ముగించుకొని, దిలీప్ పాశ్వాన్‌నూ, మరి కొంతమంది కార్మికుల్ని వెంటబెట్టుకొని తిన్నగా వచ్చేశాడు. అతడి రాక గురించి తెలుసుకొన్న రైతులు కాస్త ఎంగిలి పడి వెళ్దామనుకుని త్వరత్వరగా అన్నాల పని కానిస్తున్నారు. బికాస్‌కూ, ఇతర కార్మికులకూ సాహు అనే రైతు ఇంట్లో భోజనం ఏర్పాటు చేశారు. అతిథులకు ఎలాంటి మర్యాదలు చేయాలో బోధపడని సాహు ఆనవాయితీ ప్రకారం పాలకోవా, ఉప్పు కలిపిన బొరుగులూ అందించాడు. పగలల్లా పనిచేసి అలసిపోయిన బికాస్, ఇతర కార్మికులూ సంతోషంగా స్వీకరించారు.

వాళ్ళు వచ్చి చేరిన కొద్దిసేపటి కల్లా ముసురు పట్టింది. పట్టుపోగులు గాల్లో ఎగురుతున్నట్టు ఆకాశంలో కులుకుతోన్న మెరుపుతీగలు, బూడిదరంగు మబ్బులు ఉరుముల ధాటికి భయపడి పారిపోతున్నట్టు చెదిరిపోతున్నాయి. ఉరుములు నిర్దయగా చేస్తున్న దాడికి ఆకాశం కన్నీళ్ళు కార్చుతున్నట్టు బొట్టుబొట్టుగా నేలను తాకుతున్నాయి చినుకులు. కన్నీళ్ళను తుడిచేయడానికన్నట్టు వేగంగా వీస్తోన్న చల్లని గాలి భాష్పధారకు అడ్డుకట్ట వేసింది. వాన చినుకులు రాలిన ఎరువుల గుంతల్లోంచి వెలువడుతోన్న పేడ వాసన, ఆవులు మూత్ర విసర్జన చేసి, ఎడాపెడా తొక్కి చిందర వందర చేసిన కసవు వాసన, వర్షపుగాలి తాలూకు శీతల పరిమళం వంటతావి, మానవ దేహాల వాసన, మేకల రోమాల వాసన అన్నీ కలగలసిపోవడంలో డోకొస్తోన్న అనుభూతి.

(ఇంకావుంది)



నేర్చుకుందాం



చుక్కలు కలిపేస్తే పోలా!



కవల సింహాలు ఏవోచ్!

ఫ్రెండ్స్! పైనున్న ఐదు సింహాలలో రెండు మాత్రం అచ్చంగా ఒకేలా వుంటాయి. అవేంటో కనిపెట్టండి చూద్దాం.

దాగున్నవేంటి...

నేస్తాలు... ఈ జోకర్ భలేగా డాన్స్ చేస్తున్నాడు కదా. అయితే ఈయన కొన్ని వస్తువున్ని తనలో దాచాడు. అవేంటో కనిపెడతారా.

ఆకు తాబేలు

పిల్లలూ! ఈ వారం మీకోసం తాబేలును తీసుకొచ్చాం చూశారుగా. మీరు కూడా ఇలాంటి ఆకారాలున్న ఆకులు తీసుకుని తాబేలు బొమ్మ తయారు చేయండే.



ఎన్ని చేపలో...

చిన్నారులూ...ఇక్కడ బోలెడన్ని రకాల చేపలు కనిపిస్తున్నాయి చూశారుగా. ఇవి మొత్తం ఎన్నున్నాయో చెప్తారా. లెక్క తప్పకూడదు సుమా.





పేర్లేంటి?

పిడుగులూ...పైనున్న చేపల పేర్లేంటో చెప్పగలరా! అరే వాటిమీద రాసుంది కదా. కాకపోతే అక్షరాలన్నీ గజిబిజిగా వున్నాయి. వీటిని ఒక క్రమంలో పెడితే పేర్లు వస్తాయి. తెలీకపోతే దిగులుపడక జవాబుల్లో చూస్తే సరి.



ఆ వాక్యం ఏంటబ్బా...

పిడుగులూ... కింద కొన్ని బొమ్మలున్నాయి కదా. వాటిని జాగ్రత్తగా పరిశీలించండి. అక్కడున్న సూచనల ఆధారంగా మీరు ఒక వాక్యాన్ని రాయాలి. ఓకేనా! మరైతే మొదలెట్టండి.

జవాబులు

పేర్లేంటి?: eel, skate, herring, cod, trout.

ఆ వాక్యం ఏంటబ్బా...?: bandit ben stole the money from the bank.

కవల సింహాలు

ఏవోచ్... : 2,5

ఎన్ని చేపలో... : 14

దాగున్నవేంటి?:

పెన్సిను, కప్పు సాసర్, ఇస్త్రీపెట్టి, బాతుబొమ్మ, తాళం చెవి, చిన్న గిన్నె, రెండు వంకాయలు.



ఆదర్శసీమ త్రిపుర

- ఎస్.వినయకుమార్

సుదీర్ఘకాలం పాటు తీవ్రవాదుల విచ్ఛిన్న కార్యకలాపాలను ఎదుర్కొన్న త్రిపుర కోలుకొంటోంది. బహుముఖమైన అభివృద్ధితో అక్కడి ప్రజల జీవన స్థితిగతుల్లో ఎంతో మెరుగుదల కనిపిస్తోంది. మూడు వైపులా బంగ్లాదేశ్, ఒకవైపు మాత్రమే భారత్ భూభాగం వుండి ఎంతో అననుకూల పరిస్థితుల్లో ఉన్న ఆ చిన్న రాష్ట్రం, పెద్ద పెద్ద అంగలేసుకుంటూ ముందుకు దూసుకెళ్తుంది. ప్రజలకోసమే అంకితమైన ప్రభుత్వాధినేతలు, పై స్థాయిలో ఎక్కడా కన్పించని అవినీతి ఇతర రాష్ట్రాల వారికి, ప్రత్యేకించి మనలాంటి రాష్ట్రాల వారికి అది ఒక నమ్మలేని నిజం. ఒక అబ్బురం.

ఏడు ఈశాన్య రాష్ట్రాల్లో త్రిపుర ఒకటి. దానికి ఉత్తర, దక్షిణ, పశ్చిమ, ఆగ్నేయ దిశల్లో బంగ్లాదేశ్ ఉండగా, తూర్పు వైపు అస్సాం, మిజోరంలు ఉన్నాయి. స్వాతంత్ర్యం రాకముందు మాణిక్య రాజవంశం పాలనలో త్రిపుర రాజ్యం ఉండేది. రెండు వందల ఏళ్లక్రితం ఆ రాజ్యానికి రాజధాని ఉదయపూర్. అక్కడి త్రిపుర సుందరి దేవాలయం వల్ల ఆరాజ్యాన్ని త్రిపురగా పిలిచేవారని కొందరు వాదిస్తారు. గిరిజన భాషలో 'తుయి' అంటే నీరని, నీటికి దగ్గరగా వున్న ప్రాంతం కనుక ఆ రాజ్యాన్ని తుయిప్రాగా పిలిచేవారని, తుయిప్రానే త్రిపురగా మారిందని చెప్పేవారూ ఉన్నారు. ప్రస్తుతం చుట్టూ భూమి మాత్రమే ఉన్న త్రిపుర ఒక కాలంలో సముద్రం వరకు విస్తరించి ఉండేదన్నమాట.

బ్రిటీష్ పాలనా కాలంలోనూ త్రిపుర రాజరిక పరిపాలన కిందే ఉండింది. 1947 సెప్టెంబర్ 9న భారతదేశంలో ఆరాజ్యం విలీనమైంది. అయినా పరిపాలన పూర్తిగా 1949 అక్టోబర్ 15 తర్వాతే భారత ప్రభుత్వం కిందికి వచ్చింది. 1956 నవంబర్ 1 నుండి శాసనసభలేని కేంద్రపాలితప్రాంతంగా మారింది. 1963 జులై నుండి ప్రజలు ఎన్నుకొన్న మంత్రివర్గం అంటూ ఏర్పడినా 1972 జనవరి 21 నుండి మాత్రమే త్రిపురకు రాష్ట్ర హోదా లభించింది.

త్రిపుర విస్తీర్ణం 10,492 చదరపు కిలోమీటర్లు. 84 శాతం బంగ్లాదేశ్ సరిహద్దుగా ఉంది. రాష్ట్రంలో 60 శాతం గుట్టలప్రాంతం. మొత్తం విస్తీర్ణంలో 60 శాతం అడవులు. వ్యవసాయ భూమిలో 13 శాతానికి మాత్రమే నీటిపారుదల సౌకర్యముంది. ఉష్ణోగ్రత 10 నుండి 35 డిగ్రీల వరకు ఉంటుంది. సగటు వర్షపాతం 2100 మిల్లీమీటర్లు. ప్రస్తుత జనాభా 36 లక్షల వరకు ఉంటుందని అంచనా. 1991లో అక్షరాస్యత రేటు 60.44శాతం కాగా ప్రస్తుతం అది 82 శాతానికి చేరిందని అంచనా.

ఒక కాలంలో అక్కడ ఆదివాసి జనాభా 60 శాతం ఉండేదట. బంగ్లాదేశ్ నుండి వచ్చిన బెంగాలీల వల్ల జనాభాలో గిరిజనుల నిష్పత్తి తగ్గిపోయింది. జనాభాలో ప్రస్తుతం ఆదివాసీల కంటే బెంగాలీలు ఎక్కువ. బెంగాలీతో పాటు గిరిజనులు మాట్లాడే కాక్‌బోరక్‌ను అధికార భాషగా గుర్తించారు. ప్రభుత్వ వ్యవహారాలు రెండు భాషల్లోనూ సాగుతాయి. ఆ రాష్ట్రానికి ముఖ్యమంత్రులుగా బాధ్యత నిర్వహించిన సిపిఎం నాయకులు నృపేన్ చక్రవర్తి బెంగాలీ కాగా దశరథ్‌దేవ్ ఆదివాసి. నృపేన్ చక్రవర్తి కాక్ బోరక్ భాషలో అనర్గళంగా మాట్లాడేవారట. చదువుకొన్న ఆదివాసీలందరికి బెంగాలీ తెలుసు. వరితో పాటు పైనాపిల్, కమలాలు, జీడిపప్పు, పనస, కొబ్బరి, రబ్బరు, తేయాకు అక్కడి ప్రధాన పంటలు. పశువులు, చేపల పెంపకం సరిపోయినంతగా లేదు. ఈ రంగంలో అభివృద్ధి సాధించడానికి విస్తారమైన అవకాశాలున్నాయి.



ఆదివాసీలతో ముచ్చటిస్తున్న రచయిత

పారిశ్రామికంగా వెనుకబడిన రాష్ట్రం.

కరుడుకట్టిన కమ్యూనిస్టు వ్యతిరేక పత్రిక "దైనిక్ సంవాద్" సర్క్యులేషన్ రీత్యా ఆ రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉంది. "డెయిలీ దేశర్ కథ" దినపత్రికది రెండవ స్థానం. ఇది మార్క్సిస్టు పార్టీ నిర్వహణలో వెలువడుతుంది. ప్రథమ ద్వితీయ స్థానాలని చెప్పుకున్నప్పటికీ సర్క్యులేషన్‌లో "దైనిక్ సంవాద్, డెయిలీ దేశర్ కథ" మధ్య పెద్ద తేడాలేదు. ఆగస్టు 14వ తేదీనాడు రాజధాని అగర్తలలో దేశర్ కథ 30 ఏళ్ల వార్షికోత్సవం జరిగింది. ముఖ్య అతిథిగా సిపిఎం ప్రధాన కార్యదర్శి ప్రకాశ్ కరత్ పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ ఇతర నేతలతో పాటు గణశక్తి , తక్కదీర్, ప్రజాశక్తి పత్రికల సంపాదకులు కూడా సభలో పాల్గొన్నారు. ప్రజాశక్తి తరుపున ఆ సభకు హాజరైన నేను నాలుగు రోజుల పాటు ఆ రాష్ట్రానికి దక్షిణంలో ఉండే ఉదయ్‌పూర్‌లో విస్తృతంగా పర్యటించాను. మారుమూలల్లోని గిరిజన గ్రామాలకు వెళ్లాను. గిరిజనులతో, గిరిజనేతరులతో, అధికారులతో మాట్లాడాను. అగర్తల జిల్లాల్లోనూ కొన్ని ప్రాంతాల్లో పర్యటించాను. మన రాష్ట్రంలో మాదిరిగా గిరిజన ప్రాంతం కొన్ని జిల్లాల్లోని కొన్ని ప్రాంతాలకు మాత్రమే పరిమితం కాదు. త్రిపుర అంతటా ఆదివాసి ప్రాంతాలుంటాయి. నిజానికి ఆ రాష్ట్రంలో గుర్తించిన ఆదివాసి



మధ్యాహ్న భోజనపథకం...

ప్రాంతమే ఎక్కువ. త్రిపుర రాష్ట్రంలో 4 జిల్లాలు, 15 సబ్‌డివిజన్లు, 38 గ్రామీణ అభివృద్ధి బ్లాకులు, 183 తహసీళ్లు, 874 రెవెన్యూ మౌజాలు, 962 గ్రామ పంచాయితీలు, 3 జిల్లా పరిషత్తులు, 18 నోటిఫైడ్ ఏరియాలు, ఒక మున్సిపల్ కౌన్సిల్ ఉన్నాయి. అగర్తల పట్టణం మున్సిపల్ కౌన్సిల్ కిందికి వస్తుంది.

రాష్ట్ర ప్రభుత్వం తర్వాత అతి శక్తివంతమైనది త్రిపుర ట్రైబల్ ఏరియాస్ అటానమస్ డిస్ట్రిక్ట్ కౌన్సిల్ (టిటిఎఎడిసి). సౌలభ్యం కోసం దీన్ని ఎడిసిగా పిలుస్తుంటారు. పశ్చిమ త్రిపురలో కుములుంగ్ అనే గ్రామంలో దీని ప్రధాన కార్యాలయం ఉంది. అగర్తలకు సుమారు 20 కిలోమీటర్ల దూరం. ఎడిసికి మిని అసెంబ్లీ లాంటి భవనం, ప్రత్యేక సచివాలయం ఉన్నాయి. రాజ్యాంగంలోని 6వ షెడ్యూల్ కింద దీన్ని ఏర్పాటు చేశారు. దీని అధికార పరిధిలో 7132 చదరపు కిలోమీటర్లు అంటే త్రిపుర భూభాగంలో 68 శాతం అన్నమాట. ఆ విధంగా దేశంలోని ఆదివాసి స్వయంప్రతిపత్తి మండళ్లలో త్రిపుర ఎడిసిది ప్రత్యేక స్థానం. ఈశాన్య రాష్ట్రాల వారికి త్రిపుర ఎడిసి ఒక రోల్‌మోడల్. రాష్ట్ర జనాభాలో మూడవ వంతు జనాభా దీనికింద ఉంటుంది. త్రిపురలో బిపిఎల్ దారిద్ర్య రేఖకు దిగువన వున్నవారు సుమారు 55 శాతం కాగా, ఎడిసి కింద ఉన్నప్రాంతంలో ఈ సంఖ్య మరింత ఎక్కువ. అయితే రబ్బర్ చెట్లపెంపకం, చేపల పెంపకం, తోటలు, పశుపెంపకం, ఎత్తైన భూముల్లో వ్యవసాయం వంటి పథకాల వల్ల క్రమంగా ఆదివాసీల జీవన పరిస్థితులు మెరుగవుతున్నాయి. ఇది చాలా స్పష్టంగా కన్పిస్తుంది. మొదట్లో ఈ ఆదీవాసీలంతా కేవలం పోడు వ్యవసాయం (అక్కడ జుహి అని అంటారు) మీద ఆధారపడేవారు.

ఎడిసికి 28 మంది ఎన్నికవుతారు. ఇద్దరిని నామినేషన్ ప్రాతిపదికన నియమిస్తారు. ఎన్నికయిన 28 మందిలో ముగ్గురు జనరల్ కేటగిరికి చెందినవారు ఉంటారు. ఎడిసి శాసనసభా విభాగానికి ఎడిసి ఛైర్మన్ అధిపతి కాగా, కార్యనిర్వహక విభాగానికి చీఫ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ (సిఇఎం) అధిపతి. ముఖ్యమంత్రి తర్వాత త్రిపురలో ప్రముఖస్థానం సిఇఎందే. ఎడిసిలో వివిధ మంత్రిత్వ శాఖలను నిర్వహించడానికి 28 మంది సభ్యుల నుండి 11 మంది ఎన్నికవుతారు. ఎడిసి ఛైర్మన్‌కు, సిఇఎంకు కేబినెట్ మంత్రి హోదా ఉంటుంది. ఎగ్జిక్యూటివ్ సభ్యులకు సహాయ మంత్రి హోదా, సభ్యులకు ఎం.ఎల్.ఏల హోదా ఉంటుంది. ఎడిసి సభలో ప్రశ్నోత్తరాలకాలం వగైరాలన్నీ శాసనసభలో మాదిరిగానే వుంటాయి. ఎడిసిలో చర్చల అనంతరం తమ బడ్జెట్ ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వం ముందుంచుతారు.



కుగ్రామాల్లోనూ సురక్షిత మంచినీరు

రాష్ట్రప్రభుత్వం వాటిని పరిశీలించి బడ్జెట్‌ను మంజూరు చేస్తుంది. ఎడిసి కింద వివిధ కేటగిరిల్లో ప్రభుత్వం డిప్యూట్ చేసిన 8,635 మంది అధికారులు, 3,256 మంది సిబ్బంది పనిచేస్తున్నారు. ప్రాథమిక విద్య, సామాజిక విద్యా కేంద్రాలు, మార్కెట్లు, గ్రామీణ పరిశ్రమలు, గ్రామీణ రోడ్లు, చేపల పెంపకం, పశుగణాభివృద్ధి, వ్యవసాయం, చిన్ననీటిపారుదల శాఖలను రాష్ట్ర ప్రభుత్వం ఎడిసికి అప్పగించింది. ఎడిసి పరిధిలో 527 గ్రామ కమిటీలు ఉంటాయి. ఇందులోని సభ్యులకు గ్రామ పంచాయితీవారు సభ్యుల హోదా, అధ్యక్షులకు సర్పంచుల హోదా ఉంటుంది. రాష్ట్రప్రభుత్వం ఎడిసికి ప్లాన్ అసిస్టెన్స్ కింద కొంత, వసూలైన పన్నుల్లో కొంత నిధులు మంజూరు చేస్తుంది. ఎడిసి ఆధ్వర్యంలో పనిచేసే అధికారుల, ఉద్యోగుల జీతభత్యాలను ప్రభుత్వమే భరిస్తుంది. త్రిపుర ఎడిసి ఈశాన్య రాష్ట్రాల్లోని ఎడిసిలోకెల్లా ఆదర్శప్రాయమైంది. అందుకే ఇటీవల అస్సాం రాష్ట్ర మంత్రివర్గ ఉపసంఘం ఇటీవల త్రిపుర ఎడిసి ప్రాంతాల్లో పర్యటించి అధ్యయనం చేసి వెళ్లింది. ఆదివాసి ప్రాంతాల్లో వివిధ రంగాల్లోని పరిస్థితిని పరిశీలిద్దాం. రాష్ట్రంలో ఆదివాసీ ప్రాంతమే ఎక్కువ కనుక, ఆదివాసీల అభివృద్ధే ఆ రాష్ట్ర నిజమైన అభివృద్ధి కింద లెక్క.

విద్యారంగం

విద్యారంగంలో త్రిపుర వడివడిగా అడుగులేస్తూ పురోగమిస్తుంది. గిరిజన జనాభా గణనీయమైనప్పటికీ 82శాతం అక్షరాస్యతను సాధించింది. ఇది నిజంగా అసాధారణ విజయమే. మన రాష్ట్ర అక్షరాస్యత 60.47 శాతం కాగా జాతీయ సగటు 68.84 మాత్రమే. మరో రెండేళ్లలో పూర్తి స్థాయి అక్షరాస్యతను సాధించగలమనే దృఢవిశ్వాసంతో ఉన్నారు. గిరిజనేతర ప్రాంతాల్లోనే కాదు గిరిజన ప్రాంతాల్లోనూ ప్రతి కిలోమీటరుకు ఒక స్కూల్ ఉండాలనే విధానాన్ని త్రిపుర ప్రభుత్వం చేపట్టింది. ఆ విధంగానే పాఠశాలలు కన్పిస్తాయి. అలాగే పాఠశాలల్లో వసతులకు కొదవలేదు. నా పర్యటన సందర్భంగా పాఠశాలలు చూశాను. తరగతి గదుల్లోకి వెళ్లి పరిశీలించాను. బెంచీలు, టేబుళ్లు లేని పాఠశాలలు కన్పించలేదు. నేలమీద కూర్చుని పరీక్షలు రాస్తుంటారా అని నేనడిగిన ప్రశ్న వారిని తికమక పెట్టింది. త్రిపుర రాష్ట్రంలో ఎక్కడా ఆ పరిస్థితి లేదని అధికార్లు, టీచర్లు చెప్పారు. మారుమూల అటవీప్రాంతంలో కూడా పాఠశాలలకు మరుగుదొడ్లు ఉండడం నాకు ఆశ్చర్యమేసింది. అలాగే ప్రతి పాఠశాల ముందు ఆటస్థలం తప్పనిసరి. పల్లెల్లో సైతం పిల్లలు ఫుట్‌బాల్ ఆడుతూ కన్పిస్తుంటారు. ఫుట్‌బాల్ అంటే త్రిపుర ప్రజలకు ఎంతో ప్రీతి. గ్రామాల మధ్య తరచూ పోటీలు జరుగుతుంటాయి. వివిధ వయస్సుల ప్రజలు, మహిళలతో సహా వాటిని చూడడానికి వస్తుంటారు. బొరుగులు ఇతర స్నాక్స్ అమ్మే కొట్లు కూడా అక్కడ కన్పిస్తుంటాయి. కనుక పాఠశాల ముందు ఆటస్థలం వుండడంలో ఆశ్చర్యం లేదు. ఆటలు త్రిపుర ప్రజల జీవనంలో ఒక భాగం. అన్నీ బాగున్నప్పటికీ త్రిపుర పాఠశాలలు టీచర్ల కొరతను ఎదుర్కొంటున్నాయి. దానికి ప్రధాన కారణం మారుమూల పల్లెలకు ప్రభుత్వ టీచర్లు వెళ్లకపోవడం. దీనికి ఒక ప్రధాన కారణం ఐదేళ్లక్రితం వరకు త్రిపురను తీవ్రవాదుల సమస్య పట్టి పీడించడమే. ఇప్పుడు అంత సమస్య లేదు. అయినా ఇప్పటికీ అప్రమత్తతతో వుంటున్నారు. రహదారులపై పోలీస్ పెట్రోలింగ్ ఉంటుంది. గుట్టలపై వ్యూపాయింట్ దగ్గర పోలీసులు కాపలా ఉంటూ పరిసరాలను గమనిస్తుంటారు. అటవీ ప్రాంతాల్లో కూడా సాయుధులై రహదారుల మీద గస్తీ తిరిగే పోలీసులూ కనిపిస్తుంటారు. టీచర్లు ఆదివాసి గ్రామాలకు వెళ్లడానికి ఇష్టపడడం లేదు. దీన్ని దృష్టిలో వుంచుకుని నియామకాల విధానంలో కొన్ని మార్పులు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. కానీ అధికారుల నుండి దానికి సానుకూలత లేదు. ఈ సమస్యను తాము ఈ ఏడాది అక్టోబర్ కల్లా అధిగమించగలమని, నియామక విధానంలో కొన్ని మార్పులు చేసి టీచర్ల కొరతను అధిగమించగలమని సిపిఎం నాయకురొకరు తెలిపారు. పిల్లల్లో డ్రాపౌట్లు బహుశా వుండవు. క్లాసులో పిల్లలు ఆరోగ్యంతో కళకళలాడుతూ కన్పించారు. మధ్యాహ్న భోజనం పథకంలో త్రిపుర బెస్టని కేంద్రప్రభుత్వం ఇటీవలే పేర్కొంది. నేనుకూడా ఈ విషయం గమనించాను. ఒక మధ్యాహ్నం ఓ మారుమూల ఆదివాసి పల్లె మీదుగా వెళ్తూ ఒక స్కూల్ దగ్గర ఆగాను. పిల్లలకు మధ్యాహ్న భోజనం వడ్డిస్తున్నారు. స్టీల్, అల్యూమినియం పళ్లాల్లో ఆరోజు కిచిడీ పెట్టారు. వారంలో మూడు రోజులు కూరగాయలు, ఒక రోజు గుడ్డు కూడా ఇస్తారని పిల్లలు చెప్పారు. పాఠశాలల్లో బాలబాలికల సంఖ్య సమానంగా ఉంటోంది. పాఠశాల స్థాయి దాటిన తార్వతే బాలికల సంఖ్య తగ్గుతోంది. మెట్రిక్ స్థాయి వరకయినా ఆడపిల్లల్ని చదివించాలన్న పట్టుదల నేను పలకరించిన ఆదివాసి తల్లిదండ్రుల్లో కనిపించింది. చదువు అక్కడ భారం కాదు. త్రిపుర ప్రభుత్వ స్కూళ్లలో ఫీజులు లేవు. పుస్తకాలు, స్కూల్ దుస్తులు ఉచితం. పైగా స్టైఫండ్ కూడా ఇస్తారు.

ఎటుచూసినా పచ్చదనమే...

త్రిపుర ఒక సుందరమైన ప్రదేశం. పైగా నేను వెళ్లింది ఆగస్టులో కనుక ఎక్కడ చూసినా పచ్చదనమే. సమతల ప్రదేశం తక్కువే. గుట్టలు, వాగులూ వంకలు, ఉళ్లల్లో సరస్సులు, నీటిమడుగులు పుష్కలం. గుట్టలు వున్నప్పటికీ



వృద్ధాప్య పింఛను అందుకున్న ఆనందంలో...

మనలాంటి ఎత్తైన కొండలు కావు. పైగా గుట్టల మీద రాళ్లు అస్సలుండవు. వీటిని గుట్టలని చెప్పడం కంటే మట్టి దిబ్బలని చెప్పవచ్చు. గుట్టల మధ్య వంకరటింకరగా, ఎత్తు పల్లాలుగా సాగిపోయే రహదార్లు, గుట్టలపై దట్టంగా చెట్లు, గుట్టలపై రకరకాల చెట్లు, పంటలు... ప్రయాణం ఆహ్లాదకరం.

ఆదివాసీ ఇల్లు 'టాంగ్‌హాట్'

త్రిపురలో మొత్తం 19 జాతులకు చెందిన గిరిజనులున్నారు. వారిలో అధిక సంఖ్యలో ఉండేది దేవ్‌బర్మాలు. అతి ప్రాచీనమైన ఆదిమజాతి వారు రియాంగ్‌లు. మరీ మారుమూల పల్లెల్లో ఈ జాతివారు వుంటారు. రియాంగ్‌ల గ్రామాలను కూడా నేను దర్శించాను. కనుక దాదాపు అన్ని గ్రామాలకు రహదార్లు ఏర్పడ్డాయి. రియాంగ్‌లు వుండే గ్రామాలను కూడా ఇప్పుడు మారుమూల పల్లెలని చెప్పడం కుదరదు. మంగోలాయిడ్ ముఖాలతో 19 తెగల ఆదివాసీలు చూడ్డానికి ఒకే విధంగా వుంటారు. మహిళల సాంప్రదాయ దుస్తులు మాత్రం వేరు. సాంప్రదాయ దుస్తులు ధరించాల్సి వస్తే మహిళలు తమ తెగకు సంబంధించిన దుస్తులకు మాత్రమే ధరిస్తారు. ఇతర తెగల సాంప్రదాయ దుస్తులను వేసుకోరు. ఆదివాసీలు సాధారణంగా పొట్టిగా వుంటారు. ఐదడుగుల లోపువారు ఎక్కువగా కన్పిస్తారు. త్రిపురలో పసువులు, మేకలు కూడా చిన్నసైజులోనే వుంటాయి. అక్కడి పశువులు బాగా పెరిగిన దూడల్లా కన్పిస్తాయి. కొండలు, గుట్టల్లోని జీవజాలానికి భూమ్యాకర్షణ శక్తికి తట్టుకొని బ్యాలెన్సు నిల్పుకోవాల్సి ఉంటుంది కనుక అన్నీ పొట్టిగానే వుంటాయని జీవశాస్త్రజ్ఞులు చెప్తుంటారు. ఏనుగులు కూడా గున్న ఏనుగులే కన్పిస్తాయి. పాములకు మినహాయింపు వుంటుందేమో తెలియదు. కానీ భారీ కింగ్‌కోబ్రాలు కన్పిస్తుంటాయి.

ఈ ఆదివాసీల జీవితం అతి సాధారణమైనది. శాంతి ప్రియులు. పెద్దగా వ్యసనాలు లేనివారు. తాగుబోతులు కన్పించరు. అలాగే బిక్షగాళ్లు కూడాను. దొంగతనాలు చేయరు. ఏవైనా తగాదాలు వస్తే కులంలోనే పరిష్కరించుకుంటారు. అరుదుగా మాత్రమే పోలీస్ స్టేషన్‌కి వస్తుంటారు. ఈ విషయాన్ని ఉదయ్‌పూర్ జిల్లా పోలీస్ సూపరిండెంట్ శ్రీనివాసరావు చెప్పారు. తన జిల్లాకు ఒక తెలుగు జర్నలిస్టు వచ్చాడని తెలిసి ఆయనే ఉత్సాహంగా ఆహ్వానించారు. పదకొండేళ్లుగా ఆ రాష్ట్రంలో పనిచేస్తున్న ఆయన చాలా విషయాలు చెప్పారు. ఆయన మాటల్లోనే "నేను ఇప్పటిదాకా ఇతర రాష్ట్రాల్లో పనిచేయలేదు. కానీ ఇతర రాష్ట్రాల్లోని నా మిత్రులు చెప్పేదాన్ని బట్టి చూస్తే త్రిపుర రాష్ట్రప్రభుత్వం భిన్నమైనది. అవినీతికి అతీతమైంది. ఉన్నత స్థాయిలో అవినీతి లేదు. ఉన్నత స్థాయి నాయకులందరి దగ్గరికి ప్రజలు తేలిగ్గా వెళ్లగలరు. తమ సమస్యలను చెప్పుకోగలరు. ప్రజల్లో కలిసిపోయి వుండే నాయకత్వం ఇక్కడ కన్పిస్తుంది. కిందిస్థాయిలో యాభైకి వందకి ఆశపడే ఉద్యోగులు అక్కడక్కడా ఉండవచ్చు కానీ ఉన్నతాధికారుల్లో అవినీతి కన్పించదు" అని ఆయన అన్నారు.

ఆదివాసీ తెగల వారే కాదు. బెంగాలీల ఇళ్లు కూడా చాలా సింపుల్‌గా ఉంటాయి. వెదురు తడికలు లేదా టిన్‌రేకులతో ఇళ్లు కట్టుకొంటారు. ఇంటి చుట్టూ కాంపౌండ్ కూడా వెదురు బద్దలతోనే నిర్మించుకుంటారు. గోడలూ టిన్‌రేకులతోనే, పైకప్పు టిన్ రేకులతోనే. టిన్ రేకుల వల్ల ఎండనుండి రక్షణకోసం ఇంట్లో కప్పు కింద తడికలతో ఇల్లంతా మంచెలాంటిది ఏర్పాటు చేసుకుని దానిమీద గడ్డి పరుస్తారు. దానివల్ల వేడి నుండి కొద్దిగా రక్షణ కలుగుతుంది. ఈ ఇళ్లలోకి దొంగలు ప్రవేశించడం చాలా సులభం. ఆదివాసీల ఇళ్లను 'టాంగ్‌హాట్' అని అంటారు. నాలుగైదు అడుగుల ఎత్తులో కలపపై వెదురు బద్దలతో ఇంటి ఫ్లోరింగ్ ఉంటుంది. ఆపైన రేకులు లేదా తడికతో పైకప్పు ఉంటుంది. మొత్తం ఇల్లంతా ఒకే హాల్‌లా ఉంటుంది. మధ్యలో గోడలుండవు. కుటుంబ సభ్యులందరూ ఒకే హాల్లో పడుకొంటారు. ఫ్లోరింగ్ కింద కోళ్లు, బాతుల్లాంటివి పెంచుతుంటారు. వీరికి దొంగల భయం ఉండదా అని ఎస్.పిని ప్రశ్నించగా "గిరిజనులు దొంగతనాలు చేయరు. మారుమూల గ్రామాల్లో ఇళ్లకు తాళాలు కూడా వేసుకోరు. ఎప్పుడో కానీ వారు పోలీస్‌స్టేషన్‌కి వచ్చి ఫిర్యాదులు చేయరు. వాళ్లలో తాగుబోతులు కూడా కన్పించరు. బిచ్చగాళ్లు కూడా వుండరు" అని ఆయన చెప్పారు. నేను గమనించింది కూడా అదే.

ఆదివాసీ దుస్తుల్లో త్రిపుర మహిళలు

దేశవ్యాప్తంగా ఉన్న 51 పీఠాల్లో ఒకటిగా భావించబడే త్రిపుర సుందరి ఆలయం దగ్గర నేను చూసింది అదే. గుడిమెట్లమీద ఒకే ఒక గుడ్డివాడు అడుక్కొంటున్నాడు. మెట్లన్నీ ఖాళీగా వున్నాయి. నాతో వచ్చిన వారు భరోసా ఇస్తున్నా సంశయంతో బూట్లు మెట్ల దగ్గర వదిలి గుడిలోకి వెళ్లాను. ఐదు శతాబ్దాల క్రితం నిర్మించిన గుడిలో బెంగాలీలో ఉన్న శాసనాలను దేశర్‌కథ విలేకరులు నాకు చదివి విన్పిస్తున్నా నా మనస్సు మాత్రం మెట్ల మీద వదలిన బూట్లమీద ఉంది. గుడి బయటకు వచ్చి మెట్లు చూసుకొన్న తర్వాత కానీ మనస్సు కుదుటపడలేదు. చూశారా మీది అనవసర కంగారు అన్నట్లు దేశర్ కథ విలేకరులు నా వైపు చూశారు.

(మరిన్ని విశేషాలు వచ్చేవారం)

నవ్వుల్ - పువ్వుల్

అబద్ధం

తండ్రి : నాయనా! నువ్వు సిగరెట్ తాగుతావా?
కొడుకు : లేదు నాన్నా!
తండ్రి : నువ్వు డ్రింకు పుచ్చుకుంటావా?
కొడుకు : లేదు నాన్నా!
తండ్రి : నువ్వు ఆడపిల్లలను ఏడిపిస్తావా?
కొడుకు : లేదు నాన్నా?
తండ్రి : అంటే...నీకు ఎటువంటి దురలవాటు లేదన్నమాట!
కొడుకు : నాకు ఒక్కటే వుంది నాన్నా
తండ్రి : ఏంటది?
కొడుకు : నేనెప్పుడూ నిజం చెప్పను నాన్నా!

మేన్ ఆఫ్ ది మేచ్

కార్తీక్ : నీకు తెల్సా! నిన్న నేనే మేన్ ఆఫ్ ది మేచ్‌ని.
కరణ్ : అంత బాగా ఆడావంటే నువ్వు చాలా లక్కీ.
కార్తీక్: అదేం కాదు! నిన్న ఆడినవాళ్లలో నేను మినహా అంతా ఆడవాళ్లే. అందుకని.

నీలాగే...

తల్లి : పాపా! పెద్దపెద్దగా అరుస్తూ ఆడుకోకూడదని నీకెన్నిసార్లు చెప్పాను? రమేషు, నువ్వు పక్కకెళ్లి ఆడుకోండి.
పాప : కానీ మమ్మీ... రమేషేమో నాన్న పాత్ర, నేనేమో నీ పాత్ర చేస్తున్నామమ్మా.

ఎందుకు?



తండ్రి : స్వీటీ! టేప్‌రికార్డర్‌ని ఫ్రిజ్జులో ఎందుకు పెట్టావు?
స్వీటీ : నాన్నా! నేను కూల్ మ్యూజిక్ వినాలనుకుంటున్నా.

నడక



డాక్టర్ : నువ్వు టిఫిన్ తిన్నాక అర్ధగంట నడవాలయ్యా!
రఘు : నాక్కూడా అదే పని చేయాలనుంది డాక్టర్. కానీ మా ఆఫీసులో ఊరుకోరే.

నిజం-అబద్ధం

జడ్జి : ఒక అబద్ధం చెప్తే ఏమవుతుంది?
ఖైదీ : మనం నరకానికి వెళతాం సార్.
జడ్జి : మరి నువ్వు నిజం చెప్తే?
ఖైదీ : సరిగ్గా జైలుకి వెళ్తా.

కల-కళ్లజోడు

స్నేహితుడు : మీ తాతయ్య నిద్రపోయేటప్పుడు కూడా కళ్లజోడు పెట్టుకుంటాడెందుకురా!
రాము : ఏం లేదులే. ఆయనకు కలలు వస్తే బాగా కనిపించాలికదా. అందుకు.

ఎంగేజ్

నేహ : నిన్న నన్ను పిలవలేదెందుకు?
సోహ : నీ ఫోను ఎంగేజ్‌లో వుంది
నేహ : అసంభవం. ఎందుకంటే నిన్నంతా నేను రిసీవర్ చెవి దగ్గరే పెట్టుకుని నీ ఫోన్ కోసం ఎదురుచూస్తున్నా.

జోక్స్ పంపాల్సిన మా చిరునామా : **నవ్వుల్ పువ్వుల్ శీర్షికకు, ఆదివారం అనుబంధం, ప్రజాశక్తి, మోటూరు హనుమంతరావు భవన్, 21/1, ఆజామాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా, హైదరాబాదు.**

క్రైమ్ కథ

నల్లదొర

- యర్నాగుల సుధాకరరావు

"నల్లదొర అనే పిలుస్తాం. వాడి ఇంటా వంటాలేని రంగుతో వాడు పుట్టాడు. ఆ వంశంలో వీడంత క్రూరమృగం మరొకడు లేడు. ముమ్ముందు పుట్టడు. నాకొడుకు ఛస్తే పదిగ్రామాలు పండుగ చేసుకుంటాయి. అలాంటోడితో నీకేంటి తగువు. ఆడిని ఎవరూ ఏమిచేయలేరు. అప్పుడెప్పుడో నీమొగుణ్ని చంపి పాతరేసాడు. నువ్వు పోలీసులను తెచ్చి గోతిలోని శవం తీయించి పోస్టుమార్టమ్‌వరకు వెళ్లావు.కత్తిగాయాలతో చచ్చాడని తేల్చి నల్లదొర ఇంటికిపోలేదు పోలీసులు.అతడు చెప్పిన వాడింటికి పోయి కోర్టులో నిలిపారు.ఆడికి నాలుగేళ్ల జైలు శిక్ష వేసారు.ఆ మల్లేశుగాడు రేపోమాపో విడుదలయి వస్తాడు" గ్రామంలో ఉండే బ్రాంచి పోస్టుమాస్టర్ అనునయంగా చెప్పాడు.

ఆమాటలను అసహనంగా విని "నాభర్తను చంపింది ఆఅప్పల కొండే (నల్లదొర). వాడు శిక్ష అనుభవించలేదు.హత్యతో సంబంధంలేని వాడు డబ్బుకోసం జైలుకు పోయాడు. ఆకేసును తిరగతోడిద్దామని ఎంత ప్రయత్నించినా కుదరదంటున్నారు లాయర్లు. నాభర్తను చంపి మా భూముల్ని లాక్కుని మమ్మల్ని ఊరునుంచి గెంటించి నాలుగేళ్లుగా పండించుకుంటున్నాడు. నాఅత్తమామలు కొడుకుని చంపే సాడని భయంతో నన్ను నాపిల్లల్ని పట్టణానికి తీసుకునిపోయారు. ఈనాలుగేళ్లలో అత్తమామ చనిపోయారు. మిగిలింది నేను నాపిల్లలు. పిల్లల్ని నాతమ్ముడికి అప్పగించి ఇక్కడికి వచ్చాను. సాధిస్తాను. నాభర్తను చంపినవాడిని వదలను" శ్యామల తన దృఢనిశ్చయాన్ని తెలిపింది.

పోస్టుమాస్టర్ ఆమె వైపు అదోలాచూసాడు.

"శ్యామలా మేమంతా నల్లదొర వలన లాస్ అయినవాళ్లమే. మారెండు తోటలు వాడే అమ్ముకున్నాడు. వాడితో తగవుపడి ఏచెయ్యో కాలో కోల్పోవడమెందుకని వదిలేసాం. నీవు వాడితో ఎలా పోరగలవు. ఫ్యాక్షనిష్టులతో పోరు నీకు మంచిదికాదు"

శ్యామల సన్నగా నవ్వి అక్కడే ఉన్న ఫోన్‌లో సెంట్రల్‌జైలు జైలర్ తో మాట్లాడింది. "మల్లేశు ఎప్పుడు విడుదలవుతున్నాడు?రేపేనా సార్ తప్పకుండా వచ్చి కలుసుకుంటాను.'చెప్పి రిసీవర్ పెట్టేసింది. అది విని పోస్టుమాస్టర్ అవాక్కయ్యాడు.

నల్లదొరకు తెలిసింది ఊళ్లోకి శ్యామలవచ్చి అక్కడక్కడ పంచాయితీ పెడుతోందని.తనభూమి తనకెలా రాదో చూస్తానంటోందని విని పగలబడి నవ్వాడు.అలా చెవికోసిన మేకలా ఊరంతా కలియతిరగమను. ఒక్కడు సాయంచేయడు.ఒక ఆడది వచ్చింది కనుకనే వదిలేస్తున్నా. లేకుంటే దాన్ని అడ్డంగా ఊరిమధ్యలో వేసేద్దును" అని పండ్లు పటపటకొరికాడు.

అక్కడికి మూడురోజుల తర్వాత నల్లదొర ఇంటివద్ద అతడి అనుచరులతో సమావేశమయ్యాడు."మన మల్లేశు నిన్న విడుదలయ్యాడు. ఆడిని తీసుకురావడానికి జీపు పంపాను. వాడు ఆశ్యామలతో కలసి వెళ్లాడట. ఏందిరా కథ అడ్డమయ్యింది. ఆ శ్యామలకు మొగుడు చచ్చినా బుద్ధిరాలేదు.మల్లేసును కొనేసి ఆడితో తాను ఆ ఖూనీ సేయలేదు. మా నల్లదొర చేశాడని తిరగ కోర్టులో సెప్పిస్తాదా?" నల్లదొర ఒక్కో పదం కసిగా పలికాడు.

అనుచరులు అయోమయంగా చూస్తున్నారు.ఏమీపాలుపోలేదు. మల్లేశు భార్యాపిల్లలు ఇక్కడేఉన్నారు.ఎందుకయ్యా తలబాదుకోవడం? వాడు మనకి వ్యతిరేకంగా ఏదో ఒకటి చేస్తే మనకి తెలుస్తుంది కదా! అప్పుడు చూద్దాం.తోకజాడిస్తే మల్లేశును లేపేద్దాం."

అనుచరుల మాటలతో నల్లదొర తలపంకించాడు.

పోలీసుబందోబస్తుతో శ్యామల వచ్చింది. ఆమె వెనుక మల్లేశు దిగాడు. దండోరా వేశారు. శ్యామల భర్త హత్యజరిగాక ఆమె కుటుంబం నాలుగేళ్లుగా గ్రామంవదిలి పట్టణం వెళ్లిపోయింది. ఆమెకున్న ముప్పయ్ ఎకరాల పంటభూమిని నల్లదొర పండిస్తున్నాడు.ఇక నేటినుంచి శ్యామల తనస్వాధీనంలోకి తీసుకుని సేద్యం చేయించుకుంటుంది" అన్నది దాని సారాంశం. నల్లదొర విని పిడికిళ్లు బిగించాడు. అక్కడ పోలీసులు భారీగా ఉండడంతో మనస్సు చంపుకున్నాడు.

టముకు వద్దకు నల్లదొరను పిలిచాడు పోలీసుపెద్ద. నల్లదొర తన అనుచరులతో వెళ్లాడు. "నీవేనా ఊరును శాసించే నల్లదొర అదే అప్పల కొండవు.నీవు నిన్నటివరకు శ్యామల భూముల్ని సేద్యంచేసావు. నేటినుంచి వాటివైపుకు పోవద్దు. నీకేమైనా అబ్జక్షన్ ఉందా!" అడిగాడు. ఊరంతా గుమిగూడి చూసింది.

"కాగితాలమీద రాసుకోని ఒప్పందం సార్. అందుకే వదిలేస్తున్నా. ఆమె వచ్చి అడిగితే పువ్వుల్లో పెట్టి ఇచ్చేద్దును.ఇలా పోలీసులతో వచ్చింది. అదే బాధగా ఉంది. నామనిషిని తనవైపుకు లాక్కుంది. ఇంతవరకు ప్రశాంతంగా ఉన్నగ్రామం ఈమె ఏదో చేయడానికి వచ్చినట్లుంది. మాకు ఈమె నుంచి రక్షణకావాలి" తెలివిగా మాట్లాడాడు నల్లదొర.

"అయ్యా నల్లదొరకు కాదు రక్షణ నాకు కావాలి. నేను శ్యామలమ్మ వైపు వెళ్లాను. నామీద కసితో నల్లదొర ఉన్నాడు.అతడి అనుచరులు పదిమందినుంచి రక్షణ నాకు కావాలి.ఈనల్లదొర నన్ను తనచేతులతో చంపడు."అని పోలీస్‌పెద్ద కాళ్లమీదపడ్డాడు మల్లేశు.

నల్లదొర ఆశ్చర్యంగా మల్లేశును చూసాడు.నేనేమి చేయలేనా? అనిగొణుక్కున్నాడు.

మల్లేశుకు ఎలాంటి హాని కలిగినా దానికి బాధ్యులం మేమే అని పదిమంది అనుచరులు పోలీసులు తయారుచేసిన పత్రంపై సంతకాలు చేసారు.అలా చేయకతప్పింది కాదు.రోజూ స్థానిక పోలీసుస్టేషన్‌లో సంతకాలు చేయాల్సిందిగా పోలీసులు చెప్పి వెళ్లిపోయారు.

నల్లదొర మండిపడ్డాడు.గ్రామం మధ్యలో నేనేమి చేయలేను అని పేలిన ఆమల్లేశును వదలకూడదని ఒక పథకం వేసాడు.మరుసటిరోజు ఉదయం పదిమంది అనుచరులు జీపులో పోలీస్‌ఠాణాకు వెళ్లారు.వాళ్లు ఠాణాలో ఉండగానే మల్లేశును నల్లదొర పొలాల్లో చంపేసాడని పోలీసు లకు ఫోన్‌వచ్చింది.అక్కడే ఉన్నపదిమంది నల్లదొర మనుష్యుల్ని సెల్‌లోకి నెట్టారు.నల్లదొరకోసం గ్రామానికి వెళ్లారు. అతడు నింపాదిగా కూర్చున్నాడు. ప్రత్యక్షంగా హత్యను చూసినవారు లేరు. పొలంలో మల్లేశు తీవ్రగాయాలతో పడుంటే అతడిని గ్రామీణులు రక్షిద్దామని చేతులు మీద తీసుకువస్తుంటే "నల్లదొర కుట్రకు బలయ్యాను" పదేపదే కలవరించి చనిపోయాడు.ఈవిషయాన్ని చెప్పారు పోలీసులకు.

నల్లదొరను అరెస్టుచేసి జీపెక్కించారు. నేను చంపినట్టు ఎవరైనా చూసారేమో చెప్పండి అని గంగవెర్రులెత్తాడు నల్లదొర. అల్లంత దూరంలో నిలబడి చూసింది శ్యామల. ఆమె పక్కన బ్రాంచిపోస్టుమాస్టరున్నాడు.

"నేను వేసిన వలలో ఎలా చిక్కాడో పదెకరాలు ఇస్తానంటే మల్లేశు నామనిషి అయ్యాడు.పొలాల్లో ఉన్న మల్లేశును ఎవరితోనో చంపించాడు నల్లదొర.చస్తూ మల్లేశు బాగానే చెప్పాడు" సన్నగా నవ్వింది.

పోస్టుమాస్టర్ అవాక్కయి విన్నాడు.

★

చూద్దామా

లుంబిని విశేషాలు

గోరఖ్‌పూర్ నుంచి బయలుదేరితే ఫరిండా, ధానీ, ఉస్కో గ్రామాలు వస్తాయి. వాటి మీదగా నేపాల్ సరిహద్దు వైపు తిరిగితే పిప్రవా అనే ప్రదేశం వస్తుంది. లుంబిని విశేషాలు ఎటూ చెప్పుకుంటాం. అయితే వాటికంటే ముందు పిప్రవా నుంచి మొదలెడదాం.

ఇది చాలా పురాతనమైన చారిత్రక ప్రదేశం. కాని ఏ మాత్రం ప్రసిద్ధి పొందలేదు. ఇక్కడున్న విస్తారమైన శిథిలాల గురించి గోరఖ్‌పూర్ విశ్వవిద్యాలయంవారు పరిశోధనలు చేస్తున్నారు. ఇదే కపిలవస్తు నగరమని, సుద్ధోధనుని రాజధాని అని స్థానికుల విశ్వాసం. ఇక్కడ చాలా పెద్ద స్థూపం శిథిలావస్థలో వుంది. దీనికెదురుగా శిథిలమైన అనేక కట్టడాలున్నాయి. ఈ శిథిలాలకు కొద్ది దూరంలో పెద్ద మహలు శిథిలావస్థలో వుంది. ఇక్కడి తవ్వకాలు చాలా కాలం కిందట జరిగినా దీని విశ్లేషణ ఇంకా జరగలేదు. కట్టడాలన్నీ కొండరాళ్ళతో, ఇటుకలతో కట్టారు. ఎలాంటి సున్నంతో కట్టారోగాని, ఇనుములాగున్నాయి. ఇక్కడున్న స్థూపాన్ని 30/35 అడుగుల లోతు తవ్వారు. బహుశా అస్థికల కోసం తవ్వి వుంటారు.

ఈ స్థూపంలో రత్నాలతో కూడిన అస్థికలు (బుద్ధుని అస్థికలు, నవరత్నాలతో కలిపి వాటిని ఒక పేటికలో నిక్షిప్తంచేసి, దానిని స్థూపంలో అమర్చటం ఆచారంగా వస్తోంది.) 1896లో లభించాయనీ, అప్పటి ప్రభుత్వం వాటిని బ్రిటిష్ మ్యూజియంకు తరలించగా స్వాతంత్ర్యానంతరం మన ప్రభుత్వం వాటిని తెప్పించి, నాగపూర్ మ్యూజియంలో భద్రపరిచిందని తెలిసింది. బుద్ధుని అస్థికలతోపాటు ఇక్కడ శిథిలాలలో కపిలవస్తు అని సూచించే బంగారు నాణేలూ ఇక్కడ లభించాయట. కనుక ఇదే కపిలవస్తు నగరమని కొందరి వాదన. దీనికి మరో కారణం కూడా వుంది. హుయాన్‌త్సాంగ్ కథనం ప్రకారం రోడ్లు వేయటమనేది తరువాతి కాలంలోనిది గనుక, ఇక్కడ నుంచి అడవి మార్గంలో వెళితే సరిగ్గా 9కిలో మీటర్ల దూరంలో లుంబిని వున్నదట. కానీ ఈ వాదనను బర్మా, టిబెట్టు బౌద్ధ పండితులు అంగీకరించటంలేదు. ఏమైనా ఇది పండితులు, చరిత్రకారులు తేల్చవలసిన విషయం.



లుంబిని

లుంబిని సిద్దార్థుడు జన్మభూమి గనుక దేశదేశాల నుంచి బౌద్ధులు ఇక్కడకు యాత్రకు వస్తుంటారు. మొదట్లో ఇక్కడ ఏవిధమైన సౌకర్యాలు లేవు. తాగటానికి నీరు తప్ప ఒక కప్పు టీ కూడా దొరకలేదు. ఖాట్మండు గైడ్సు లేరు. అసలు విదేశీ టూరిస్టు శాఖే లేదు. ఇక్కడ లుంబినీ వనాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్దాలని పెద్ద ప్రణాళిక రూపొందించారట. ఇది 1976 నుంచీ అమలులో వున్నా, అప్పటికి రెండంతస్తుల భవనం మాత్రం నిర్మించారు, అదీ వారి ఆఫీసు అవసరాలకోసం.

ఇప్పుడీ పరిస్థితి పూర్తిగా మారిపోయింది. దీని ప్రణాళికను పూర్తిగా అమలు చేశారు. అరుదైన శిల్పరీతిలో ఆరోవిల్లీ లాగ, ఇక్కడ లుంబిని పరిశోధనాలయం రూపుదిద్దుకుని, ప్రపంచంలోనే ప్రముఖమైన బౌద్ధ పరిశోధనా కేంద్రంగా నిలచింది. బుద్దుని గురించిన చారిత్రక సంఘటనలు, ఆయన బోధనలు, దేశ కాలానుగుణంగా బౌద్ధం సంతరించుకున్న మార్పులు, వీటి అధ్యయనం, విశ్లేషణ, ఇప్పుడిక్కడ సాగుతున్నాయి. అరుదైన గ్రంథాలనెన్నింటినో సేకరించారు. అధునాతన సౌకార్యాలన్నీ ఏర్పాటు చేశారు. బౌద్ధంపై సాగే పరిశోధనకు, ప్రపంచ వ్యాప్తంగా ఇప్పుడిది కేంద్ర బిందువు అయినది. అప్పటికీ, ఇప్పటికీ రెండు ధృవాల మధ్యనున్న తేడా కనిపిస్తుంది.

లుంబినీ వనం

ఇవన్నీ పక్కనబెట్టి లుంబినీ వనాన్ని దర్శించుకుందాం. ఇది రోహిణీ నదీ తీరాన వుంది. ముందుగా మనకు కనిపించేది. నేపాల్ మందిరం లోపలున్న నిలువున్నర ఎత్తు బుద్ధుని కంచు విగ్రహం, ఈ వనంలో ప్రస్ఫుటమయ్యే శాంతి, కారుణ్యమూ చూసి పరిసరాలను మరచి, ఏదో అలౌకికానందం అనుభవిస్తాము. దీనికి ఎడమ భాగాన బుద్ధుని పాలరాతి విగ్రహం, కుడివైపున పంచధాతు విగ్రాహాలున్నాయి. తలుపులు, కిటికీలకు అతి సున్నితమైన నగిషీలు మలచి, సౌందర్యమంతా ఒలకబోసినట్టుంటాయి. ఈ సున్నితమైన దారుశిల్పం ఖాట్మండులో విస్తారంగా కనిపిస్తుంది. అదే ఇక్కడ కూడా అమరింది. భిక్షువిమలానంద్ అనే ఆయన ఇక్కడ పనులన్నీ చూస్తుంటాడు.

దీనికి పక్కనే మస్తాంగ్ మందిరమున్నది (మస్తాంగ్ అనేది నేపాల్‌లో ఒక ప్రాంతం). ఈ మందిరంలో కూడా బుద్ధుని పంచధాతు విగ్రహం నిలువున్నర ఎత్తునున్నది. ఇక్కడ బుద్ధుని కంచు విగ్రహాలు, చిన్నవి, పెద్దవి కొన్ని వందలు ఒక పక్కగా వున్నాయి. ఒక పక్క దేశదేశాలలో రాసిన బౌద్ధగ్రంథాలు, రెండువైపులా చెక్కలు బిగించి ఎర్రని వస్త్రంలో కట్టి వున్నాయి. వీటిని ఇప్పుడు పరిశోధనాలయానికి తరలించారు.

లుంబినిలో అత్యంత ప్రముఖమైనది మాయాదేవి మందిరం. మందిరం చిన్నదే కాని 10 అడుగుల ఎత్తున్న బేస్‌మెంట్ మీద నిర్మించారు. మాయాదేవి విగ్రహాన్ని రాతితో మలచారు. అయితే అందులో ఏమాత్రం నైపుణ్యం కనిపించదు. టూరిస్టులు వచ్చి చూడటం తప్ప ఏవిధమైన ఆలనాపాలనా లేదు. ఇది ఎంత ముఖ్యమైనదంటే, మిగిలిన తవ్వకాలన్నీ దీని ఉనికి మీద ఆధారపడ్డవే. సరిగ్గా దీని వెనుకనే అశోకస్థంభం వున్నది. దీనిదొక విచిత్ర గాథ. వంద సంవత్సరాల కిందట రోడ్డుకు పక్కగా కొద్దిగా పైకి కనిపిస్తున్న ఈ శిలాధ్వజమే



అసలిక్కడ తవ్వకాలకు నాంది పలికింది. దీనిని 1896లో గుర్తించారు. తవ్వకాల తరువాత 22 అడుగుల ఎత్తు 9 అడుగుల వ్యాసంతోనున్న ఈ స్థంభాన్ని, దాని మీదున్న శాసనాలనూ బయటకు తేగలిగారు. 249 బి, సిలో పాళీభాషలో వేయించిన ఈ శాసనం వల్లనే బుద్ధుని జన్మస్థలం నిర్ధారింపబడింది.

బుద్ధుని జన్మస్థలం

ఈ శిలాధ్వజాన్ని పునరుద్ధరించారుగాని, దీని అశ్వమకుటం శిథిలమైపోయింది. నేపాల్‌లోని పశ్చిమ మైదాన ప్రాంతం బుద్ధ జననానికి పూర్వమే సుందర నగరాల రాచకుటుంబాలకు – బుద్ధుని జనకుడు శుద్ధోధనుని రాజధాని కపిలవస్తు. బుద్ధుని మాతామహుల రాజధాని దేవదహ. ఈ రెండు నగరాల మధ్య నున్నది లుంబిని వనం. బౌద్ధ గ్రంథాలలో లుంబినిని "ప్రదిమోక్ష"గా పేర్కొన్నారు. ఈ వనం సుందరమైన సాల వృక్షాలతోనూ, పుష్పతరు లతా సమూహాలతోనూ, సందర్శకులనానాడు మంత్ర ముగ్ధులను చేసేదట. తేనెటీగల ఝుంకారాలతోనూ, పక్షుల కలకూజితాలతోనూ, ఇంద్రుని వనవాటికను మరపించేదట.

చారిత్రకత

దివ్య దాన అనే గ్రంథంలో ఉటంకించినట్లు బుద్ధుని జీవితానికి సంబంధించిన అన్ని ప్రదేశాలలోను అశోకుని స్థూపాలు, శిలాధ్వజాలూ నెలకొల్పి భావితరాలకుపయుక్తంగా చిరస్మరణీయం చేయాలని సంకల్పించినపుడు, ఆయన గురువైన ఉపగుప్తుడు అశోకుని లుంబినికి తీసుకువచ్చి బుద్ధుని జన్మస్థానాన్ని చూపించగా భక్తితో తన్మయుడైన అశోకుడు, ఆ సాల వృక్షానికి ప్రణమిల్లి, ఆ శిలా శాసనం వేయించాడట. ఇది క్రీస్తు పూర్వం 250 లో జరిగింది.

తరువాత లుంబినీ వనాన్ని దర్శించిన ప్రముఖుడు పాహియాన్ (క్రీ.శ 5వ శతాబ్ది) బుద్ధునికి జన్మనివ్వబోయే ముందు మాయాదేవి స్నానం చేసిన శాక్యపుష్కరణిని ఈయన దర్శించాడు. ఏ వృక్షచ్ఛాయన బుద్ధుడు జన్మించాడో, ఆ వృక్షాన్ని కూడా పాహియాన్ దర్శించాడట. తరువాత ఈ ప్రదేశాన్ని గ్రంథస్తం చేసినవాడు హుయాన్‌త్సాంగ్ (క్రీ.శ 7వ శతాబ్ది) అప్పటికే శిథిలాలలో నున్న ఈ ప్రదేశాన్ని అతడు వివరంగా వర్ణించాడు.

పతనం - పునస్సందర్శనం

తరువాతి కాలంలో లుంబిని, బుద్ధగయ, సారనాథ్, కుశీనగర్ వంటి సుసంపన్నంగా వున్న బౌద్ధక్షేత్రాలన్నీ మరుగునపడిపోయాయి. జగద్విఖ్యాతి గాంచిన నలంద, విక్రమశిల (ఈనాడిది పాకిస్థాన్‌లో వుంది) వంటి విశ్వవిద్యాలయాలు, ఆరామాలు కొల్లగొట్టబడ్డాయి. అక్కడున్న వేలాది బౌద్ధ సన్యాసులు వేర్వేరు ప్రాంతాలకు వలసపోయారు. క్రమంగా బౌద్ధం ఆదరణ కోల్పోయింది. ఈ ప్రాంతాలన్నీ అరణ్యాలుగా మారి, కాల గమనంలో మరుగున పడిపోయాయి. 18వ శతాబ్దపు చివరిభాగంలో కొందరు పాశ్చాత్య మేధావులు ప్రాచ్య దేశాల సంస్కృతిపై అధ్యయనం చేయటం, అనేక చోట్ల తవ్వకాలు జరిపి అక్కడి అవశేషాలను బయటకు తీయటం జరిగింది. విలియం జోన్సు మొదలైనవారు 1784లో కలకత్తాలో ఏషియాటిక్ సొసైటీని స్థాపించారు. జేమ్స్ ఫిలిప్స్ అత్యంత ప్రాచీన లిపిని ఛేదించగలిగాడు. అలెగ్జాండర్ కన్నింగ్ హామ్ దేశమంతటా చారిత్రాత్మక స్థలాలను గుర్తించి తవ్వకాలు సాగించి అవశేషాలను వెలికితీసి అధ్యయనం చేయటం ప్రారంభించాడు. ఇతని కృషివల్లనే శ్రావస్తి, బుద్ధగయ, కుశీనగర్ వెలుగుచూశాయి. అయితే నేపాల్‌లోని బౌద్ధక్షేత్రాల గురించి చెప్పుకోదగ్గ అధ్యయనం ఏదీ జరగలేదు. 1895-96 ప్రాంతాల్లో అశోకుని శిలాధ్వజాలు నేపాల్ పశ్చిమ మైదానంలోని, నిగ్లిసాగర్, లుంబినిలో కనుగొన్నారు. అప్పటి వరకూ ఇవి ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్, బస్తీ జిల్లాలలో వున్నట్లు భావించటం వల్ల, ఇదొక వివాదంగా మారి బ్రిటిష్ ప్రభుత్వం పి.సి. ముఖర్జీని ఈ అంశాలపై పరిశోధనకు నియమించింది. 1898లో ఈ పరిశోధన పూర్తిచేసి లుంబిని బుద్ధుని జన్మస్థలంగానూ, గోటిహవా, కరకుచ్ఛంద, బుద్ధుని నివాస నగరంగానూ, ఆయన స్థిరపరచాడు. ఇవి బుద్ధుడు సిద్ధార్థునిగా వున్నప్పటి ప్రదేశాలు.

తవ్వకాలు -అవశేషాలు

ఇప్పటికీ ఇక్కడున్న సాలవృక్షచ్ఛాయ కిందనే సిద్ధార్థుడు జన్మించాడని విశ్వాసం. మూడువేల సంవత్సరాలుగా ఈ వృక్షం ఎలా వున్నదా అనిపిస్తుంది చూసేవారికి. దగ్గరలో మాయాదేవి స్నానమాచరించిందని చెప్పబడే 'శాక్య కొలను' వుంది. దీనినిప్పుడు 'సిద్ధార్థ టాంక్' అంటారు. ఇక్కడనేక స్థూపాలూ, మందిరాలూ వున్నాయి. ఈ లుంబిని వనం మొదట విహారవనంగానూ తరువాత జనపదంగాను, అశోకుడు సందర్శించిన తరువాత బౌద్ధక్షేత్రంగానూ ప్రాముఖ్యానికి వచ్చినట్లు కనిపిస్తుంది. ఇక్కడ నిర్మించిన ప్రాచీన కట్టడాలు 1413 చదరపు మీటర్ల విస్తీర్ణంలో బయటపడ్డాయి. శిథిలమైన కట్టడాలు మరింత శిథిలమౌతున్నాయి. ఈ శిథిలాలలోని ఇటుకలను, స్థానికులు తమ అవసరార్థం పట్టుకుపోతుంటారు. 1970 నుంచి మళ్లీ ఇక్కడ తవ్వకాలు అవశేషాల పరిరక్షణ మొదలైంది.

బయల్పడిన కట్టడాలను ప్రధానంగా మౌర్యుల కాలానికీ, కొంతవరకూ కుషానుల కాలానికీ చెందినవి. మాయాదేవి మందిరానికి 5 అడుగుల దూరంలో బయల్పడిన స్థూపంలో, చక్కని మూతతో అమర్చబడిన బంగారు పేటిక, అందులో బొగ్గుగా మారిన అస్థికలు క్రతువులలో వేసే తర్పణాలు బయల్పడ్డాయి. సున్నితంగా సిల్కులాగున మెరుగుదిద్దిన చిన్నరాతి ముక్కలు అనేకం తీశారు. బహుశా ఇవి అశోకుని స్థంభం మీద గుర్రపు తలకట్టుకు చెందినవై వుండవచ్చు. ప్రశాంతమైన ముఖభంగిమలో అనేక బుద్ధవిగ్రహాలు అందమైన ముఖకవళికలతోనున్న మానవ శిరములు, ఉంగరాలు తిరిగిన కేశసంపదతో (దీనిని కుపిత కుంతల అంటారు) అశోకుని ధర్మచక్రాలు అన్నీ ఎర్రమట్టితో తీర్చిదిద్దినవే ఇక్కడ లభించాయి!



లుంబినీలో అశోకస్థూపం

ఉత్సవాలు

ప్రతి సంవత్సరం వైశాఖ పౌర్ణమినాడు లుంబినిలో వైభవంగా మేళా జరుగుతుంది. దేశదేశాలనుంచీ బౌద్ధులు వచ్చి పాల్గొంటారు. బుద్ధుని జననం, జ్ఞానసిద్ధి, మహాపరి నిర్వాణం ఈ మూడూ వైశాఖ పౌర్ణమినాడే జరగటం వల్ల ఈరోజు వారికి అతిపవిత్రమైనది.

★

కథ

భైరవుడు

- గనారా

భైరవుడు తూర్పు ఆకాశంలోకి నిశితంగా చూస్తూ కాలువ ఒడ్డున కూర్చున్నాడు. మబ్బులమాటు నుండి చంద్రుడు మెల్లమెల్లగా పైకి వస్తున్నాడు. మిలమిల మెరుస్తున్న గోదావరి సముద్రంలో కలిసి పోతుంది. ఆ సంగమ ప్రదేశంలో కెరటాలు తళతళ మెరుస్తున్నాయి. అప్పటి వరకూ చీకటిగా వున్న అడవిపై తెల్లటి పాలనురగ వంటి వెన్నెల దుప్పటిలా పరుచుకుంది. వెన్నెల కిరణాలు ప్రసరిస్తున్న చోట వడివడిగా చీకటి పరుగు తీస్తుంది. వెన్నెల యింత అందంగా ఉంటుందా? అనుభవమే కాని నాగరికుల భావుకత భైరవుడికి లేదు. ఆ వెన్నెలలో స్పష్టంగా కాలువ అవతల వెల్ల వేసిన గ్రామదేవతల చిన్నచిన్న గుడులు. తమ పూర్వీకుల ఆత్మలు అక్కడే వుండి తనని, తమ గ్రామాలని గమనిస్తున్నట్లు వుంటాయి. ఆత్మల సంతృప్తికి ఎన్నో జాతరలు తన నాయకత్వంలోనే జరిగాయి. ఎన్నెన్నో మేకలు, కోళ్ళు అన్నదానాలు. అవి అన్నీ తమ గ్రామ శ్రేయస్సు కోసమే! అతనికి గంగమ్మతల్లి అన్నా, మడఅడవి అన్నా ఎనలేని ప్రాణం! అవే అతని జీవనాధారం. అవి లేకుండా అతని ఉనికే కాదు అక్కడ గ్రామాలకి కూడా లేదు.! ఇక్కడ ప్రకృతిలో జీవాలు నిశ్చింతగా ఉన్నాయంటే ఆ మడఅడవి చలవే! ఆ గంగమ్మ తల్లి నిరంతరాయంగా ప్రవహించబట్టే ఈ పల్లె ప్రజలు స్వేచ్ఛగా జీవించగలుగుతున్నారు.

తన అయ్యతో వేటకెళ్ళి అలలపై ఆడుకోనేవాడు. తెప్ప పైనుండి జారిపడితే ఆ గంగమ్మ రెండు చేతులతో పైకెత్తి తెప్పపై చేర్చేది. బుట్టనిండా చేపలతో తను ఇంటికి చేరితే అయ్య ఎంతో గర్వంగా చూసేవాడు. అడవి నుండి కట్టెలతో వచ్చే తల్లి అప్యాయంగా దగ్గరకు తీసుకొనేది. ఆ సముద్రానికి అతడే రాజైనంత ఆనందం, గర్వం భైరవుడి కళ్ళల్లో కనిపించేది. ఎన్ని ఉప్పెనలు వచ్చినా, తమ గ్రామాలు చెక్కు చెదరకుండా ఉన్నాయంటే ఆ అడవితల్లి చలవే. తనకు వూహ తెలిసిన నాటినుండి ఈనాటి వరకూ గ్రామపాదాల వరకూ వచ్చి వెనక్కి వెళ్ళిపోయేవాడు సముద్రుడు.

స్పష్టత లేని ఆలోచనతో ఉన్న భైరవుడి పాదాలకు పోటెత్తిన నీరు తాకింది. ఆ స్పర్శకు దేహంలో నరాలు జివ్వుమన్నాయి. చిన్నచిన్న చేపపిల్లలు పాదాలకు తగిలి గిలిగింతలు పెడుతున్నాయి. వేటలో మరీ లేత పరిగెల జోలికి పోయేవాడు కాదు. నీటిలో ఎగిరిపడే విన్యాసాలకు అవి చేసే సవ్వడికి తన్మయత్వంతో తేలిపోయేవాడు.

"ఏటయ్యా! అలా ఆలోచిస్తున్నావు? ఇంటికి పద. మంచు పడుతుంది కదా!" అతని ఇల్లాలు మంగ.

"ఉండవే! ఆ గంగమ్మని, ఆ అడవితల్లిని చూడనియ్యవే!" అన్నాడు భైరవుడు భార్యని ఉద్దేశించి. మంగ అతనిని ఆనుకుని నిల్చుంది. వాళ్ళు ఇక్కడే పుట్టారు. ఇక్కడే పెరిగారు. పెళ్ళిళ్ళ పేరంటాళ్ళకు కూతవేటు దూరం. ఈ గాలిలో, ఈ నీటిలో ఒక భాగంగా ఉండి పోయారు. ప్రపంచం ఎంతమారినా, ఈ పర్యావరణంలో వాళ్ళు ఒక భాగం. ఏ మార్పు వచ్చినా వారి జీవనాధారం వాళ్ళని వదలి పోలేదు. ఏ ఆర్థిక సూత్రాలకూ అందని ఐక్యత. కూడికలు తీసివేతలు లేని ప్రేమాభిమానాలు.

"రేపు పిల్ల దగ్గరికి వెల్దాం! చూడాలని ఉంది".

"ఏఁ- ఏటయ్యింది"

"ఎల్లి నెల అయింది కదయ్యా!

"అలాగే రేపు ఎర్ర బస్సులో వెళ్ళు ! నేను ఏట చూసుకొని కాలవెంట వస్తాను"

"ఎల్లేటప్పుడు పిల్లకి ఏదైనా చేసి పట్టుకెలతాను" భర్త రెక్కపట్టుకొని పైకి లేపడానికి ప్రయత్నించింది.

"నువ్వెల్లవే నేను నింపాదిగా వత్తాను" అన్నాడు భైరవుడు. ఆ సముద్రాన్ని చూస్తూంటే అతనికి కదలబుద్ధి కాలేదు. కానీ ఇంతటి ప్రశాంతతలోనూ ఏదో కలత. నిర్మలంగా ఉండే నీటిపై రాయి విసిరినట్లు!

ఈ మధ్య పెద్దపెద్ద ఆసాములు ట్రాలర్లు ఖరీదు చేసి సముద్రంలో దొరికే అన్ని రకాల జీవాలను వేటాడి పట్టుకుపోతున్నారు. ఒక పూట కూరకు కూడా ఏ చేపా దొరకటం లేదు. కనుచూపు మేర పంటపొలాలు కనిపించడంలేదు. అన్నీ రొయ్యల చెరువులుగా మారిపోయాయి. తిండి గింజలక్కూడా కరువు వచ్చే పరిస్థితి దాపురించింది.

ఊహకందని మార్పు ఏదో జరుగుతుంది. రోడ్డు పెద్దదవుతుందట! ఈ మధ్య రకరకాల కార్లు, లారీలు వచ్చిపోతున్నాయి. రోడ్లు వస్తే అభివృద్ధా? అవి ఎక్కువుగా ఎవరు ఉపయోగిస్తారు? ఈ పిల్ల కాలవలేకదా తమ గ్రామాలకు రాచ బాటలు! వాటి పూడిక తీయిస్తే పంటపొలాలకు నీరు అందుతుంది కదా! ఇదివరలో ఏమార్పు వచ్చినా ఎంతోకొంత ఇక్కడ ప్రజలకు ఉపయోగపడుతూ వచ్చింది. పంచాయితీ ఆఫీసు, కరెంటు, బడి ఇంటింటికి తిరిగే నర్సు, నీళ్ళ ట్యాంకరు... ఇలా ఎన్నొచ్చినా తమ ఉనికిని ప్రశ్నించనేలేదు! సవాలు చెయ్యనూ లేదు!

భైరవుడు మెల్లగా ఇంటి దారి పట్టాడు. సముద్రపాయ మీద వేసిన చెక్కవంతెనపై కొందరు కుర్రాళ్ళు కూర్చున్నారు. ఒకరిద్దరు అతన్ని చూసి తప్పుకున్నారు. నవ్వులాటలు ఆగాయి.

" ఇక్కడేం చేస్తున్నారా! " భైరవుడు ప్రశ్నించాడు.

"నావలు వస్తాయని చూస్తున్నా మామ"

అది అబద్ధం అని భైరవుడుకి తెలుసు.

" అది కాదు మామ ! పంఛాయితీ ఎలక్షను గుర్చి మాట్లాడుకుంటాన్నాం. " ఒక తేలుకుట్టిన దొంగ సమర్థించుకొన్నాడు.

"వూరు పెద్దలం వున్నాం కదా! అది మేము చూసుకుంటాంలేం! ఎల్లి తొంగోండి"

'తాగుబోతు నాయాళ్ళు' అంటూ తన పాకలోకి వెళ్ళిపోయాడు భైరవుడు...

✦ ✦ ✦

ఎప్పటిలాగానే ఆరోజు కూడా భైరవుడు అలవాటు ప్రకారం ఆకాశంలోకి చూస్తూ ఉండి పోయాడు. పున్నమి చంద్రుడు పైకి మెల్లగా వస్తున్నాడు! నల్లటి పొగ. ఆకాశం అంతా వ్యాపిస్తుంది. అతడు విన్న పురాణ గాథల్లోని నల్లటి రాక్షసులకు మల్లే!.... తన గుండెలు జలదరించాయి. వెన్నెల మసకబారింది!

గోదావరి సముద్రంలో కలిసే చోట మిలమిల మెరిసే కాంతులు ఇప్పుడు లేవు. మిగిలిన మడఅడవిపై కారు చీకట్లు కమ్మిఉన్నాయి. కాలువలో వున్న కాళ్ళకు ఏదో తగిలినట్లయి తుళ్ళిపడ్డాడు భైరవుడు. చెయ్యిపెట్టి తీశాడు. ఆశ్చర్యం!

ఎంతో లాలనగా చూసుకొనే పరిగెలు గుట్టలు గుట్టలుగా నిర్జీవంగా

ఒడ్డుకు చేరుతున్నాయి.

భైరవుడి గుండె చెరువైంది. బావురుమన్నాడు. పీల్చేగాలి, తాగేనీరు కూడా కలుషితమౌతున్నాయని అతనికి అర్థమయింది.

ఈ ఐదేళ్ళలో ఎంతో మార్పు వచ్చింది! తన ప్రమేయం లేకుండా, ప్రజలతో నిమిత్తం లేకుండా ఎంత వేగంగా మారిపోయింది! గ్రామానికి పెట్టని కోటలా ఉండి ఎన్ని ఉపద్రవాలు, ఎన్ని ఉప్పెనలు వచ్చి పడినా తమను కాపలా కాస్తున్నా మడఅడవి మాయమయ్యింది. చల్లని ఆ ఇసుక దిబ్బలపై నిప్పుకణాలుగా ఆయిల్ కంపెనీలు వెలిశాయి. గ్రామాల చుట్టూరా యుద్ధ నౌకల వలే భారీ ఓడలు. జీవకళ కోల్పోతున్న గ్రామాలపై ప్రేతాత్మల్లా, రాబందుల్లా చెక్కర్లు కొడుతున్న హెలికాప్టర్లు.

భైరవుణ్ని ఓదార్చే తోడు పోయింది. ధైర్యం చెప్పే పెద్దలు లేరు. తనే ఇక్కడ నిర్ణయాత్మక శక్తి, కాని తనలో ఏదో ఎరుగని నిర్వీర్యత. అభద్రత.

కొత్తకొత్త వాళ్లూ, రంగుహంగు ఉన్న వాళ్లు తమ గ్రామాలకు వచ్చి పోతున్నారు. పై రాష్ట్రాల నుంచి వలసకూలీల దండ్లు వచ్చి పడుతున్నాయి. వారి అవసరాల కోసం శుద్ధిచేసిన నీళ్ళ సీసాలు, కూల్‌డ్రింకులు, సీమసరుకు అమ్మే కొట్లు వెలిశాయి. తమ గుడిసెల్నే కొందరికి అద్దెకిచ్చే పద్ధతి వచ్చింది. పల్లెపల్లెల్లోనూ కొత్త వాతావరణం. ప్రశాంతతని కోల్పోయి కోలాహలాన్ని కొని తెచ్చుకుంటున్నారు. దూరప్రాంతాల నుండి తొక్కుకువచ్చిన మురికిమట్టిని తమ మట్టిలో కలిపి వర్ణసంకరం చేస్తున్న ఛాయలు భైరవుడికి కనిపిస్తున్నాయి. అలా దుఃఖ సాగరంలో మునిగిపోయిన భైరవుడి భుజాలపై చల్లని స్పర్శ.

"రారా అయ్యా! ఎంతసేపు !... పంచాయితీ నడుపుతున్నారు. నిన్ను అడుగుతున్నారు" దుఃఖంతో కూతురు అంది.

"నేను రానే తల్లి ! వాళ్ళు ఎలా పోతేఏం ! నేను రానేరాను. ఈ మట్టిలోనే కలసిపోతాను... దొంగ ఎదవలు!" అంటూ తన బాధ వెళ్ళగక్కాడు భైరవుడు.

"నలుగురితోనే నారాయణ అంటావు గదయ్యా! వాళ్ళు చేప్పేది కూడా ఇను"

"వద్దే అమ్మ! ఈ నీరు, గాలి వదిలి నేను రాను. ఈ మట్టిలోనే కలసిపోతాను."

'ఏమంటాడు' గర్జిస్తూ కొడుక్కూడా వచ్చాడు.

" ఈడు ఒప్పుకుంటే ఏంటి? ఒప్పుకోకపోతే ఏంటి?.. ఏదో పెద్దదిక్కు కదా! అని వచ్చి కూర్చోమంటున్నారు" ఇంతలో మరో ఇద్దరు చేరారు.

"రా మావ! నువ్వు సెప్పేది ఏదో ఆడేసెప్పు" అన్నారు.

తనకు కొడుకే కాదు! రాజకీయ నాయకుడు కూడా! కొడుకు అహంకారానికి భైరవుడి అహం దెబ్బతింది.

"ఏందిరా మీరు మాట్టాడేది?"

"మోటారు సైకిళ్ళకి, తెల్ల గుడ్డలకి అమ్ముడైపోయే నువ్వు సెప్పేది ఏంటి? కన్న తల్లి కడుపులో చెయ్యిపెట్టె బోకరు ఎదవలు. సూడవే.. నీ అన్న సూడు" అంటూ భైరవుడు కోపంతో వూగిపోయాడు.

"ఏంటి? ఈడికి మల్లే గోచీపెట్టి కాలవల్లో పరిగెలు పట్టుకోవాలా నా పిల్లలు? ఆళ్ళని కాన్వెంటు చదువులు చదివించాలి. గొప్ప ఉద్యోగాలు చేయించాలి. మాకు ఎలాగూ చదువులు లేవు. ఆళ్ళ రాత కూడా ఇలాగే ఉండాలా ఏం? ప్రభుత్వం ఏమి తక్కువ చేసింది. డాబా ఇళ్ళు కట్టిస్తూనే వుంది. సౌడు భూములకు హెచ్చురేటు ఇస్తావుంది. ఇన్ని లక్షలు ఇక్కడ ఎవరన్నా చూసారా!" కొడుకు ప్రశ్నిస్తున్నాడు.

కోపం, గర్వం ఆశ అన్నీ మిళితం చేసి తన నిశ్చయాన్ని బయటపెట్టాడు నడుస్తున్న చరిత్రలో వైరుధ్యాన్ని చూడలేని కొడుకు. ఈ ప్రస్తావన ఎక్కడికో కొడుక్కే కాదు చాలా మందికి తెలియదు. కొత్తకొత్త హంగులు, ఆర్భాటాలు అనుభవంలోకి వస్తున్నాయి. ఇదో మాయాజాలం! ఇది భైరవుడు ఏనాడో గ్రహించాడు. అతడు నిరక్షరాసుడే, అనాగరికుడే, కానీ భూమి విలువ తెలిసినవాడు. ఉన్నదానితో బతికే మనిషి. కోపం కట్టలు తెంచుకుంది.

"ఈ సారి వచ్చేది మామూలు ఉప్పెన కాదురా! నీ జాతినే మింగేసే ఉప్పెనలాంటి వాళ్ళురా ఈ కంపెనీ వాళ్ళు".

"ఉండండయ్యా! ఏటా కేకలు?" అంది అన్నని విసుక్కుంటూ.

"అయ్యా! ఏటిసేత్తాంరా! గంగమ్మకు ఎదురు ఈదుతామా? వడుపుగా పోవాలి. ఇదీ అంతేరా! ఇక్కడ జీవాలన్ని చచ్చిపోతున్నాయి. గవర్నమెంటోళ్ళు కాలవలు ఎండగడుతున్నారు. యంత్రాలు ఊరిదాకా వచ్చేశాయి" తండ్రికి చెప్పుకుంటూ మెల్లగా పంచాయితీ దగ్గరకు తీసుకుపోయింది కూతురు. భైరవుణ్ణి సాదరంగా తీసుకువెళ్ళి కూర్చోబెట్టారు అతని రాకకు ఎదురుచూస్తున్న జనం.

"ఈగ్యాసు వల్ల ఎన్నో పరిశ్రమలు వస్తాయి. మన ఆయిలు మనకే ఉపయోగపడతాది. ఇతర దేశాల నుంచి దిగుమతి తగ్గుతుంది. ఆ మేరకు ప్రభుత్వం మనపై పన్నులు కూడా తగ్గిస్తుంది. పునరావాసంలో మంచి ఆసుపత్రి, స్కూళ్ళు, మంచిగాలి, నీరు దొరుకుతుంది. ఇంటింటికి ఉద్యోగాలు.. " ఏదో చెప్పుకు పోతున్నాడు ఎమ్మెల్యే గా పోటీ చేయబోతున్న పెద్దమనిషి.

"సముద్రంలోకి దారి లేదు. కాలవల్లో జీవాలు చచ్చిపోతున్నాయి. ఉన్న పొలాలు లాక్కుంటున్నారు. గవర్నమెంటు పట్టాకు హక్కు లేదంటున్నారు. ఎలా బతికేది? ఆళ్ళిచ్చే రూపాయలన్ని ఏం చేసుకుంటాం.. ! నాకెవ్వరూ లేరు! అందరూ పోయారు! నాకు ఇక్కడి భూమే ఆధారం. అదేపోతే ఉరేసుకోవాలి!" అంటూ నడివయస్సు కొండయ్య బావురుమన్నాడు...

"బాబు నేను చెప్పేది వినండి! ఊహ తెలియనప్పుడు మా నాయన ఇక్కడకు తీసుకొచ్చి కిరాణాపెట్టినాడు..." షావుకారు చెప్పడం మొదలు పెట్టాడు. అంతా వూపిరి బిగపట్టి వింటున్నారు.

"ఈ వూరి మీద ఎంతో డబ్బు సంపాదించాను. కూతురికి పెద్దకట్నం ఇచ్చాను. కొడుకుని విదేశాలకు పంపాను. పట్నంలో బంగళా కట్టించాను. నేను ఇక్కడ లేకపోయినా నష్టంలేదు. రాబోయే తరానికి కూడా సంపాదించాను. కాని ఈ గడ్డను వదలాలంటేనే నేను తట్టుకోలేకపోతున్నాను. ఆ మమకారం అలాంటిదిరా అబ్బి. ఇక్కడే పుట్టి పెరిగినవాడు ఈ మట్టిలోనే కలసి పోవాలనుకుంటాడు". అంటూ అంత పెద్ద వయస్సులో కూడా వెక్కి వెక్కి ఏడ్చాడు.

తమ మాతృభూమిలోని పిడికెడు మట్టి గూర్చి చరిత్రలో ఎన్ని పోరాటాలో? నిరంకుశ శక్తులపై ఎన్ని ప్రతిఘటనలో? "ఈ మహా సముద్రాన్ని దాటిన వాళ్లం. ఎదిరించి బతికినవాళ్ళం. ఊళ్లు ఊళ్లు ముంచేసినా ఒక్క నావతో, ఈ వలతో బంధించిన చేతులురా ఇవి! ఎవరు వస్తారో రమ్మను". భైరవుడికి అక్కడి వాతావరణంతో నైతిక బలం చేకూరింది. కాని అతనికి తెలుసు, అక్కడ ప్రజలకూ తెలుసు. ఈ ఫ్యాక్టరీల ప్రతిఘటనలో గ్రామాలకు గ్రామాలు నలిగి పోవలసిందే అని! ఈ నిస్సహాయ జీవులను ఆదుకొనే ప్రవృత్తి లేదు, ప్రకృతీ లేదు.

కాని తిరుగుబాటుకు ఏదీ అసాధ్యం కాదన్న వాస్తవాన్ని మనస్సులు అంగీకరించటం లేదు. ఒక్కొక్కరిగా మెల్లమెల్లగా జారుకున్నారు.

ఆవిషాద వాతావరణంలో భైరవుడు అక్కడే అమ్మవారి గుడి అరుగుపై సోలిపోయాడు.

పండువెన్నెల అమాయకంగా నవ్వింది. దూరంగా నాలుగు చినుకులు పడ్డాయి. ఓ కుక్క అర్థంలేని దీనమైన అరుపు. ఎక్కడో పాకలో పాలకు తడిమే పసిపిల్లాడ్ని కసురుకుంటున్న తల్లి. ఆ ప్రశాంతతో సంబంధం లేని స్వార్థపరుల గుండెల్లో కూడా ఏదో చెప్పలేని విషాదం. కనిపించని బాధ.

భైరవుడు తుళ్ళిపడి లేచాడు. తెల్లవారింది గ్రామంలో అలజడి! హడావుడి! ప్రతీ ఇంటిముందు లారీలతో సామగ్రి సర్దుకుంటున్న కుటుంబాలు. కొందరు అప్పటికే లారీలలో వున్నారు. ఒకట్రెండు బయలుదేరాయి కూడా!

భైరవుడికి మాట రాలేదు. ఉగ్రనరసింహుడై ఎదురు నిలబడ్డాడు. అతనికి అండగా ఓ కుర్రాడు కర్రతో పరుగున వచ్చి భైరవుడి పక్కన నిలబడ్డాడు. ఆ దృశ్యాన్ని చూసిన ఆడవాళ్ళు, పిల్లలు వారితో పాటు అడ్డుగా నిలబడ్డారు. ఒక్కొకరుగా చేరి బలమైన గోడలా. ధైర్యంతో కొందరు సామాన్లు దించుకున్నారు. ఆనందం ఉత్సాహం వారి ముఖాలను తేజోవంతం చేసింది.

"ఈ సమాజ గమనంలో మార్పు ఒక మిల్లీసెకను వంతు ముందుకు జరగడానికైనా మన వంతు కృషి ఉండాలి" అంటారు పెద్దలు. భైరవుడు ఆప్రయత్నమే చేసాడు.

★

కొత్త పుస్తకాలు



చూస్తూనే వుండాలంటే....

చూస్తూనే ఉండండి
కృష్ణసాయిరాం
వెల :100/-, పేజీలు : 304
ప్రతులకు : కృష్ణసాయిరాం
6-3-584/32/8,
జి.టి నగర్,
వెంకట రమణ కాలనీ దగ్గర,
ఖైరతాబాద్, హైదరాబాద్.

'**చూ**స్తూనే వుండండి...' ఇది ఈనాడు ప్రతి వారికి పరిచితమైన వాక్యం. వినగానే టీవీ ఛానల్స్ గుర్తుకు వచ్చేస్తాయి. కృష్ణ సాయిరాం దాన్ని తన పుస్తకానికి శీర్షికగా ఎంచుకోవడంలో ఆసక్తికరమైన ఆయన శైలి అర్థమవుతుంది. హెచ్ఎంటీవీ సిఇవో రామచంద్రమూర్తి, టీవీ9 సిఇవో రవి ప్రకాశ్, ఈనాడు జర్నలిజం పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.నాగేశ్వరరావుల పరిచయ వాక్యాలలో ఈ పుస్తకం అవసరాన్ని, ప్రత్యేకతను బాగా వివరించారు. ప్రజా జీవితంపై టీవీ మీడియా విస్తార ప్రభావం అపారమైంది. అలాంటిదాన్ని సక్రమంగా నడిపించడంలో వార్తాహరులు సృజనకారులు, సాంకేతిక నిపుణుల పాత్ర అంత బాధ్యతాయుతమైంది, భారమైంది కూడా. సమాచార రంగానికి సంబంధించినవే అయినా పత్రికలలో పనికి టీవీలో పనికి చాలా తేడా వుంటుంది. అదే సమయంలో సంబంధం కూడా చాలా వుంటుంది. పత్రికలు చూశాక టీవీల నడక మొదలవుతుంది. టీవీలు చూపించిన దాని ప్రభావంతో పత్రికల కథనాలు కొనసాగుతాయి. పత్రికలతో పోలిస్తే టీవీల ప్రభావం తక్షణంగానూ ప్రత్యక్షంగానూ వుంటుంది. జరిగిన దాన్ని నివేదించేవి పత్రికలైతే జరుగుతున్నదాన్ని చూపించి జరగబోయేదాన్ని నిర్దేశించగల శక్తి టీవీలకు ఎక్కువగా వుంటుంది. ఏడాదికి 2,63,00 వార్తాకథనాలు, వేలాది కార్యక్రమాలతో సహా సంక్షిప్త సమచారాలు, సినిమా వ్యాపారం భక్తి రక్తి వగైరా రకరకాల విభాగాలకు చెందిన అంశాలు నిర్విరామంగా ప్రత్యక్షమవుతుంటే చూస్తూ వుండి పోతున్న తీరుపై ప్రతిచోటా చర్చ వింటూనే వున్నాం. పత్రికలకు టీవీలకు ప్రాథమిక నియమాలలో నిర్మాణంలో తేడాలున్నా ఈ కొరత వల్లనే రెండూ ఒకే విధంగా నడుస్తున్నాయన్న భావన ఏర్పడుతుంటుంది. అసంతృప్తి కూడా కలుగుతుంటుంది. శరవేగంగా విస్తరించిన కారణంగా కూడా తగినంత శిక్షణనిచ్చి ఎలక్ట్రానిక్ జర్నలిస్టులను తయారు చేసుకోవడం జరగలేదు. ఇంట్లో మనిషిలా మారిపోయిన టీవీ అవసరాలను అందుకోదగిన స్థాయిలో తెలుగు జర్నలిస్టులు లేరన్న తపనతో ఈ పుస్తకం రాసినట్టు రచయిత పేర్కొన్నారు. అందుకు అనుగుణంగానే ప్రణాళిక రూపకల్పన చేశారు. 300 పేజీలకు పైగా వున్న ఈ పుస్తకంలోని అయిదు అధ్యాయాలు అయిదు ప్రధానాంగాలను సాకల్యంగా స్పృశించాయి. 'ప్రజాబంధం' అన్న మొదటి భాగంలో టీవీ మీడియా విస్తరణను అందులో వివిధ పార్శ్వాలనూ ఎరుకపరుస్తారు. అక్షర శిల్పంలో రచనా విన్యాసాలను పరామర్శించారు. ఏ విధమైన వార్త ఎలా రాయాలి? భాష అనువాదం ఎలా వుండాలి? ఫీచర్లు ఎలా రూపొందించాలి? చర్చించారు. ఇందులోనే తెలుగు నుడికారపు సొంపులనూ చెప్పారు. 'పలుకే బంగారం' అన్న మూడో భాగంలో ఉచ్చారణ, అభివ్యక్తి, శీర్షికా రచన వంటి వాటిని చెప్పారు. పరిచయ పరిమళంలో సారాంశాన్ని క్రోడీకరించడం, వ్యంగ్యం, శ్లేష, సినిమా రచన వంటి ప్రత్యేక నైపుణ్యాలను పట్టుకునే మెళకువులు సోదాహరణంగా పొందుపర్చారు.ఇక అను'బంధాలు' అన్న ఆఖరి భాగంలో కెమెరా, ఎడిటింగ్, గ్రాఫిక్స్, ప్రొడక్షన్ వంటి సాంకేతిక భాగాలను సందర్శింపచేశారు. సాంకేతిక పదజాలంతో పాటు వార్తా రచనకూ కథనాలకూ సంబంధించిన తరచూ జరిగే తప్పొప్పులను కూడా జాబితా ఇచ్చారు. వీటితోపాటు ప్రతి పేజీలోనూ టీవీ మీడియాపై సర్వేలు, గణాంక వివరాలు, సూక్తులు, వ్యంగ్యోక్తులు, విమర్శలు ప్రశంసలూ, విజయవంతమైన మీడియా ప్రముఖులు, సంస్థలు తదితరాల సమాచార గుళికలు మధ్య మధ్య బాక్సుల్లో పెట్టడం రసవత్తరంగా వుంది. దాదాపు పుష్కరకాలం పాటు టీవీ మీడియాతో ప్రగాఢానుబంధం గల కృష్ణసాయిరాం పుస్తకం ఈ రంగంలో పనిచేయాలనుకునేవారికి, ఆసక్తి గలవారికి బాగా ప్రయోజనకరమనడంలో సందేహం లేదు. ప్రపంచవ్యాపితంగా మీడియాపై జరిగిన మరికొన్ని విమర్శనాత్మక అధ్యయనాలను, రచనలో ఎదురయ్యే సాధకబాధకాలను కూడా ముందు ముందు పొందుపరుస్తారని ఆశించాలి.

- పీపీ

మరపురాని మహాయోధుడు

'**మ**హాయోధుడు అలెండీ' అన్న ఈ పుస్తకం దాదాపు ముప్పయి అయిదేళ్ల తర్వాత పునర్ముద్రణ వెలువడింది. 1973 సెప్టెంబరు 11న చిలీలో అమెరికా సామ్రాజ్యవాదుల ప్రేరణతో జరిగిన సైనిక కుట్రకు బలైన అధ్యక్షుడు సాల్వెడార్ అలెండీ ఆఖరి క్షణాల అద్భుత చిత్రణ ఇది. మరో గొప్ప విప్లవ నాయకుడైన ఫైడల్ కాస్ట్రో ఆ రోజును పోరాట క్రమంలో చేసిన ప్రసంగాన్ని మోటూరు హనుమంతరావు గారు శక్తివంతంగా అనువదించారు. ఆ రోజుల్లో వేలాది ప్రతులు వెలువడడమే కాక వామపక్ష ప్రజాతంత్రవాదులను ఎంతో ఉత్తేజపర్చింది. సోషలిస్టు పార్టీ నాయకుడైన అలెండీ తమ ఆర్థిక దోపిడీకి అడ్డంగా వున్నాడని, రాగి గనులను జాతీయం చేయిస్తున్నాడని సామ్రాజ్యవాదం కక్ష గట్టి చంపించింది. పైగా ఆయన ఆత్మహత్య చేసుకున్నాడని అబద్ధాలు ప్రచారం చేయించింది. దానిపై నిప్పులు చెరుగుతూ కాస్ట్రో చేసిన ప్రసంగాలు, నాటి విశ్లేషణలు ఈ పుస్తకంలో వున్నాయి. తర్వాత కాలంలో 2001 సెప్టెంబరు 11న అమెరికాలో డబ్ల్యుటిసిపై దాడి తర్వాత ఆ తేదీ బాగా ప్రచారం పొందింది గాని అదే రోజును అమెరికా చేసిన ఈ ఘాతుకం అంతకన్నా తక్కువది కాదు. దీనిపై ప్రజాశక్తి బుక్‌హౌస్ చిలీ మరో సెప్టెంబరు 11 అన్న సమగ్ర పుస్తకం కూడా తీసుకొచ్చింది. ఇప్పుడు చిలీలో అలెండీ రాజకీయ వారసులే అధికారంలో వున్నారు. లాటిన్ అమెరికా దేశాలన్నిటా ప్రత్యామ్నాయ ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో నాటి పుస్తకానికి వున్న ప్రత్యేకతరీత్యా దీన్ని కూడా పునర్ముద్రించడం హర్షణీయం.

- ప్రమర

మహాయోధుడు అలెండి (కాస్ట్రో)
అనువాదం: మోటూరు హనుమంతరావు,
వెల: 30/-, పేజీలు : 70,
ప్రతులకు: ప్రజాశక్తి బుక్‌హౌస్, 1-1-187/1/2,
చిక్కడపల్లి, హైదరాబాద్-20.





స్పందన - సౌందర్యం

స్త్రీత్వం, స్త్రీవాదాల సమ్మిళితం ఈ చిత్రాలు. హైదరాబాదులో నివాసముంటున్న బెంగాలీ చిత్రకారిణి కోయలీ ముఖర్జీ వీటి రూపశిల్పి. ఆమె చిత్రాలలో కాలిగ్రఫీని తలపించే రేఖా లావణ్యం చూపరులను ఇట్టే కట్టిపడేస్తుంది. అలాంటి రేఖలు ఆమె సొత్తు కావడానికి ఆమె స్వయంగా తయారు చేసుకొని వినియోగించే వెదురు పుల్ల బ్రష్ ఒక కారణం. ఆ రేఖలు సాధారణ చిత్రాలలో లేని విశిష్ట సౌందర్యాన్ని సంతరించిపెట్టాయి. కాలిగ్రఫీ ధోరణితో పాటు, సంప్రదాయ చిత్రకళలోని అంశాలనూ పొందుపరిచి రూపొందించినవి ఈ చిత్రాలు. సౌందర్యం ఒక్కటే కాదు, ఓ స్త్రీ ఎదుర్కొనే సమస్యలను ఆమె సున్నితంగా వ్యక్తం చేసే తీరు కూడ ఈ చిత్రాలకు ప్రత్యేకతను సంతరించి పెట్టాయి. అందుచేతనే ఈ చిత్రాలు సౌందర్యం, సామాజిక స్పందనల మేలి కలయిక. హైదరాబాదు, కళాకృతి ఆర్ట్ గ్యాలరీలో 2009 అగస్టు 21 నుండి 31 వరకు ఆమె చిత్రాల ప్రదర్శన నుండి కొన్ని చిత్రాలు ఇవి.

-జి.వి



కలం స్నేహం

హాయ్ చిన్నారి నేస్తాలూ!

మీకూడా వీళ్లలాగా కలంస్నేహం చెయ్యాలని ఉందా? మరి ఆలస్యం ఎందుకు? ఒక పోస్ట్‌కార్డు తీసుకొని మీ పేరు, వయసు, తరగతి, స్కూలు, హాబీలు, చిరునామా రాయండి. ఆ తర్వాత మీ **కలర్‌ఫోటో**ను అతికించి పోస్ట్ చెయ్యండి. అంతే ఎంచక్కా ప్రచురిస్తాం. అన్నట్టు, ఈ పుస్తకాన్ని మీ స్నేహితులకూ చూపించి అన్ని విషయాలు చెప్పండి. వాళ్లకు కూడా కలం స్నేహం చెయ్యాలని వుంటే కార్డు మీద రాసి మాకు పంపమనండే.
మరి మా అడ్రస్ **కలంస్నేహం**, ప్రజాశక్తి, మోటూరు హనుమంతరావు భవన్, 21/1, ఆజమాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా, హైదరాబాద్.

పేరు: **ఎస్. హారిచరణ్**
చదువు: 6వ తరగతి
వయస్సు: 10 సం॥
స్కూలు: శ్రీవాణి విద్యాలయం
లక్ష్యం: టీచర్ కావడం
హాబీలు: టీవీ చూడడం, కథలు చదవడం
చిరునామా: **ఎస్. హారిచరణ్**
సన్నాఫ్ రాములు, జర్నలిస్ట్,
నంగునూరు, మెదక్.

పేరు: **డి. చంద్రశేఖర్**
చదువు: 10వ తరగతి
వయస్సు: 15 సం॥
స్కూలు: శ్రీ ద్వారకా భారతి విద్యాలయం
లక్ష్యం: డి.ఎస్.పి కావడం
హాబీలు: ఆటలు ఆడడం, సినిమాలు చూడడం
చిరునామా: **డి. చంద్రశేఖర్**
సన్నాఫ్ బుచ్చిలింగం, రాంనగర్, జిన్నారం, ఆదిలాబాద్.

పేరు: **షేక్ సలీం మాలిక్**
చదువు: 10వ తరగతి
వయస్సు: 15 సం॥
స్కూలు: ఎ.పి.యు.ఆర్ స్కూల్
లక్ష్యం : క్రికెటర్ కావడం
హాబీలు: క్రికెట్, వాలీబాల్ ఆడడం
చిరునామా: **షేక్ సలీం మాలిక్**
సన్నాఫ్ షేక్ హుస్సేన్,తురకపాలెం,
మేడికొండూరు, గుంటూరు.

పేరు: **కె. జ్యోతి**
చదువు: 6వ తరగతి
వయస్సు: 11 సం॥
స్కూలు: జిల్లా పరిషత్ హైస్కూల్
లక్ష్యం: డాక్టర్ కావడం
హాబీలు: టీవీ చూడడం
చిరునామా: **కె. జ్యోతి**
జిల్లా పరిషత్ హైస్కూల్,
యలమర్రు, కృష్ణాజిల్లా,521148.

పేరు: **కె.పరశురాం**
చదువు: 6వ తరగతి
వయస్సు : 12 సం॥
స్కూలు: శ్రీవాణి విద్యాలయం
లక్ష్యం : పోలీస్ ఆఫీసర్ కావడం
హాబీలు: క్రికెట్ ఆడడం, టీవీ చూడడం
చిరునామా: **కె.పరశురాం**
సన్నాఫ్ కనకయ్య, ఘనపురం,
నంగునూరు,మెదక్.

పేరు: **ఎస్.ఖాలిద్**
చదువు: 7వ తరగతి
వయస్సు: 13 సం॥
స్కూలు: రత్నం ఇంగ్లీషు మీడియం స్కూల్
లక్ష్యం : పోలీస్ ఆఫీసర్ కావడం
హాబీలు: టీవీ చూడడం, ఆటలు ఆడడం
చిరునామా: **ఎస్.ఖాలిద్**
సన్నాఫ్ ఎస్.ఎ సత్తార్,
విమల్ సిల్క్ హౌస్, బద్వేల్.

పేరు: **జి.సంపత్**
చదువు: 5వ తరగతి
వయస్సు: 10 సం॥
స్కూలు : శ్రీవాణి విద్యాలయం
లక్ష్యం: [illegible] కావడం
హాబీలు: టీవీ చూడడం
చిరునామా: **జి.సంపత్**
సన్నాఫ్ యాదయ్య, మగ్దుంపూర్,
నంగునూరు, మెదక్.

పేరు: **జి. సాయిప్రకాష్**
చదువు: 9వ తరగతి
వయస్సు: 14 సం॥
స్కూలు: [illegible]
లక్ష్యం: [illegible] కావడం
హాబీలు: చదవడం, డాన్స్ చేయడం
చిరునామా: **జి. సాయిప్రకాష్**
సన్నాఫ్ ఈదన్న యాదవ్,
కొల్లాపూర్, మహబూబ్‌నగర్.